
# గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్**



16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 26, సెప్టెంబర్ 2023 16 పేజీలు





## శక్తివంచన లేకుండా

# పనిచేస్తా

**కాంగ్రెస్ నుండి అపూర్వ స్వాగతం మరువలేనిది : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**అధికారంలోకి రాబోతున్నాం : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**


**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2లక్షల ఉద్యోగాల భర్తీ : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

**తుమ్మలకు కాంగ్రెస్ శ్రేణుల ఘన స్వాగతం**



**ఖమ్మం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ పటిష్టానికి తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు తనను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరుతూ పలికిన అపూర్వ స్వాగతం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత తొలిసారి ఖమ్మంకు చేరుకున్న తుమ్మలకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీ ర్యాలీతో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్న అనంతరం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తన 40 ఏళ్ళ రాజకీయ జీవితంలో నిబద్ధతతో కూడిన రాజకీయాలు ప్రజల కోసం పని చేశానని, అభిమానించి ఆశీర్వదించిన ప్రజల కోసం పాటుపడతానని, తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

2వ పేజీలో...





# సర్వ నాశనం

**పామాయిల్ ఫ్యాక్టరీలో కుళ్ళిపోతున్న గెలలు**

**1000 టన్నులకు పైగా డ్యామేజ్**

**నాణ్యతకి ఢోకాలేదని మేనేజర్ బాలకృష్ణ సమర్ధన**

**ఇది క్రూడాయిల్‌కి ఫిట్ కాదంటున్న తమిళ యూనివర్సిటీ**

**అప్పారావుపేట బాయిలర్‌కి బొక్క పడిందా ?**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో గెలలు కుళ్ళిపోతున్నాయి. అనేక సాంకేతిక అవరోధాలతో క్రషింగ్‌కి అంతరాయం ఏర్పడుతున్నది. గడచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉండటంతో మేనేజ్‌మెంట్ అంతర్లీనంగా ఆందోళన పడుతున్నది. ఈ వార్త రాసే సమయానికి కనిష్ఠంగా 1000 టన్నులకు పైగా ఎఫ్ఎఫ్‌బి దెబ్బతిన్నట్లు ప్రత్యక్షంగానే కనిపిస్తున్నది. వర్షాకాలంలో ఇలా ఫంగస్ రావడం సహజమని, ఇది కుళ్ళు కాదని, అయినా గానుగలో ఆడేసి ఆరోగ్యంగా ఉండే గెలల కన్నా అధిక రికవరీలు సాధిస్తామని, ఇలా కొందరు బాధ్యతగల వారే కాకమ్మ కధలు చెబుతున్నారు. కానీ ఇది నిజం కాదని తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ అధ్యయనాలు శాస్త్రీయంగానే నిరూపించాయి. ఆ వివరాలను రైతుల ముంగిట ఉంచే ముందు, అసలు ఇలా పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోవడానికి గల కారణాలను కాసేపు

2వ పేజీలో...

# హైకోర్టులో .. మట్టాకు ఊరట

**సత్తుపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**

సత్తుపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఎస్సీ కులం కాదని, ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన వినాయకరావు అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఈ ఫిర్యాదు గురించి విచారణ చేపట్టారు.

2లో...





# టిక్కెట్ టెన్షన్

2వ పేజీలో...

**హస్తం ఆశావాహుల్లో ఆందోళన**

**నియోజకవర్గంలో ముగ్గురు పేర్లు ఫైనల్ చేసిన కమిటీ**

**షార్టు లిస్టు చేసి ఢిల్లీకి పంపిన స్క్రీనింగ్ కమిటీ**

**ఇల్లందు, ప్రభాత వార్త**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశిస్తున్న అభ్యర్థులకు టిక్కెట్ టెన్షన్ పట్టుకుంది. కాంగ్రెస్ తరుపున పోటీ చేయాలని భావిస్తున్న









16వ పేజీలో...

# అనర్హులకు దళితబంధు

**జాబితా విడుదల చేయాలని రాస్తారోకో**

# శక్తివంచన లేకుండా పనిచేస్తా

**(మొదటి పేజీ తరువాయి..)**

**– 78అసెంబ్లీ స్దానాల్లో గెలిచి అధికారంలోకి రాబోతున్నాం : సీఎల్పీ నేత భట్టి విక్రమార్క**



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 78స్దానాల్లో గెలుపొంది అధికారంలోకి రాబోతుందని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో 10కి 10అసెంబ్లీ



స్దానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ అదినేత సోనియాగాంధీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డు హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర సంపద వనరులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఒక పక్షం.... రాష్ట్ర సంపద వనరులు దోచుకోవడానికి ముఠాగా తయారైన టీఆర్ఎస్ పార్టీ మరొక పక్షంగా మారిందన్నారు. టీఆర్ఎస్ పాలనకు దోపీడీకి వ్యతిరేకంగా ప్రజల సంపద ప్రజలకు పంచే విధంగా చేయాలని, విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని, రాష్ట్రంలో ప్రజాసామ్యాన్ని నిలబెట్టాలనుకునే వారంతా కాంగ్రెస్ పక్షం వైపు వస్తున్నారన్నారు. మద్యం, డబ్బు, అధికారం అడ్డం పెట్టుకొని ప్రజల ఓట్లను కొంటామని, అహంకారంతో విర్రవీగుతున్న టీఆర్ఎస్ ఒక పక్కన ప్రజలు, వారి ఆలోచన, వారి ఓటు, వారి గౌరవం, వారి సమస్యల పరిష్కారంతో పాటు ప్రజాస్వామ్యం కాపాడాలని కాంగ్రెష్ పార్టీ ఒక పక్కన నిలబడిందని దుయ్యబట్టారు. ఇలా జరుగుతున్న యుద్దంలో ధర్మం నిలబెట్టాలని, న్యాయాన్ని గెలిపించాలని కాంగ్రెస్ చూస్తున్నదని, అంతిమంగా న్యాయం గెలుస్తుంది. ఆ గెలుపు కాంగ్రెస్ విజయమవుతున్నదన్నారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2లక్షల ఉద్యోగాల భర్తీ : పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు యువత తీవ్ర ఆవేదనతో ఉన్నారని, టీఎస్పీఎస్ నిర్వహించిన పరీక్షలు గందరగోళంగా ఉన్నాయని, రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగాలు వచ్చే పరిస్దితి లేకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కుటుంబ సభ్యులు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తుందని ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దని అఘాయిత్యానికి పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. దోచుకోవటం దాచుకోవడం తప్ప కేసీఆర్‌కు మరొకటి తెలియదని, విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని, రాష్ట్రంలో 25మంది 10వ తరగతి విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోలేదని విమర్శించారు. మీ నిర్ణయాల వల్ల యువత గందరగోళ పరిస్దితికి గురవుతున్నారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక తను చాలిస్తున్నారని సీఎం కేసీఆర్‌పై మండిపడ్డారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మంచి జరుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ నేతలు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వ నాశనం

**(మొదటి పేజీ తరువాయి..)**

చర్చించుకుంటే.,నిర్వాహణా లోపాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. అవేంటో చూద్దాం. అశ్వారావుపేట ఫ్యాక్టరీలో గంటకు 60టన్నుల ఫ్రూట్‌ని గానుగ ఆడవచ్చు. కానీ ఈ కెపాసిటీకి మించి ఎరైవల్స్ వచ్చిన మాట యదార్ధం. ఈ సీజన్ మునుపెన్నడూ లేని విధంగా విరుద్ధంగా ఉన్నది. గడచిన జూలై–ఆగష్టు–సెప్టెంబర్–మాసాల్లో తోటల్లో దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. వాస్తవంగా ఇది ఉత్పత్తికి సీజన్ అయినా వాతావరణ స్థితిగతులు అందుకు సహకరించలేదు. కానీ సెప్టెంబర్ చివరికల్లా ఏకకాలంలో ఊపందుకుని ఒకేసారి వచ్చిపడిపోవడంతో.,క్రషింగ్ కి విఘ్నాలు ఎదురయ్యాయి. ఇంతవరకూ యాజమాన్యాన్ని ఏమీ అనడానికి లేదు. అయితే ఓ కీలక అధికారి చెబుతున్న కారణాలు మాత్రం "తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడగడ్డి కోసం" అన్న సామెతలా ఉన్నాయి. అప్పారావుపేట ఫ్యాక్టరీ కి చెందిన ఫ్రూట్‌కూడా ఆమధ్యన ఓ రెండురోజుల పాటు అశ్వారావుపేటకు చేరిందని ఆయన శెలవిచ్చారు. ఇది నిజంకాదని, తమ యూనిట్‌నుంచి ఎక్కడికీ సరుకును పంపలేదని మేనేజర్ కళ్యాణ్ సోమవారం ఉదయం ప్రభాతవార్తకు స్పష్టం చేశారు. మరి ఇలాంటి స్టేట్‌మెంట్లు అవసరమా ? పోనీ దీన్నే ఇంకో కోణంలో తరచి చూద్దాం. "కొన్ని కలెక్షన్ సెంటర్ల నుంచి అప్పారావుపేట కు చేరాల్సిన బండ్లు.,అశ్వారావుపేట కు వచ్చాయని చెప్పబోయి.,ఇలా అన్నారే" అనుకున్నా ఇదీ కరెక్ట్ కాదు. అప్పారావుపేట ఫ్యాక్టరీయేమో 90టన్నుల కెపాసిటీ. మరి అశ్వారావుపేట దానికన్నా 30టన్నులు తక్కువ. అలాంటప్పుడు అసలే ఇక్కడ ఎరైవల్స్ ఉన్నట్టుండి పెరిగిపోతున్నప్పుడు, అధిక కెపాసిటీ ఉన్న ఫ్యాక్టరీకి ఫ్రూట్ తరలిస్తారా ? లేక అత్యల్ప సామర్ధ్యంగల ప్రాసెసింగ్‌కి దిగుమతి చేస్తారా ? చెప్పడానికి కూడా కాస్త హేతుబద్ధత ఉండాలి. ఒకవేళ ఇదే నిజమైతే ఆ కలెక్షన్ సెంటర్లు అప్పారావుపేట దాటి అశ్వారావుపేట ఎందుకు వచ్చాయి ? ఇందులోకూడా ఏదైనా తిరకాసు ఉన్నదా ? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**అప్పారావుపేట బాయిలర్‌కి బొక్క పడిందా ?**

ఈమధ్య ఓ రెండు రోజుల పాటు అప్పారావుపేట ఫ్యాక్టరీ లోని ముడిపామాయిల్ గెల అశ్వారావుపేటకు దిగుమతి అయిందని చెబుతున్న దాంట్లో ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. బాయిలర్‌కి పెద్ద బొక్కపడినందున క్రషింగ్ నిలిచిపోయిందని, ఆ సందర్భంగానే సరుకు ఇక్కడికి చేరిందని దాని సారాంశం. ఇందులో రెండు అంశాలు దాగున్నాయి. మొదటిది చూస్తే కోటాను కోట్లు పెట్టి మరమ్మతులు చేస్తున్నారు. అయినా బొక్కలు పడుతున్నాయి. సరే యంత్రాలు కాబట్టి ఇది సహజం అనుకుందాం. బొక్కపడింది నిజమైతే అప్పారావుపేట నుంచి అశ్వారావుపేటకు సరుకు వచ్చినట్లే కదా. మరి ఇది నిజం కాదని అక్కడి మేనేజర్ కళ్యాణ్ ఎందుకు చెప్పినట్లు ? ఇందులో అసలు నిజాలేమిటి ? ఈ పరస్పర విరుద్ధ వాంగ్మూలాల ఆంతర్యం ఏమిటి ? గత ఏడాదితో పోలిస్తే ఈ సారి రికవరీలు గణనీయంగా తగ్గుతున్నట్లు తెలుస్తున్నది. నెలల వారీగా విశ్లేషిస్తే తప్ప ఖచ్చితమైన నిర్దారణ ఉండదు. ఇలాంటి సందేహాలెన్నో ఈ ఆయిల్‌ఫెడ్ యూనిట్లమీద మళ్ళీ ఊపందుకుంటున్నాయి. రైతుల ట్రాక్టర్లనుంచి తీస్తున్న డిడక్షన్స్ విషయంలో కూడా యూనిట్ లోపలి నుంచి ఎన్నో రహస్య సమాచారాలు ప్రబాతవార్తకు అందాయి. వాటన్నింటినీ ధృవీకరించుకుంటే మరెన్నో వెలుగులోకి వస్తాయంటున్నారు. అవన్నీ సీరియల్‌గా ఇవ్వడం జరుగుతుంది.

**తమిళనాడు యూనివర్సిటీ చెబుతున్నదేమిటి ?**

ఇప్పుడు అసలు విషయంలోకి మళ్ళీ వద్దాం. కుళ్ళిపోతున్న గెలలను కూడా గానుగ ఆడవచ్చని, రికవరీల్లో తేడాలు రావని ఆయిల్‌ఫెడ్ డివిజినల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ చెబుతున్నారు. ఈ స్టేట్‌మెంట్‌ని శాస్త్రీయంగా అనునయిద్దాం. ముడిపాయిల్ గెలల విషయంలో "గ్రేడింగ్ చేయనందువల్ల వచ్చే సమస్యలు" అనే అంశంమీద తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు(తిరవారూర్) పరిశోధన చేశారు. " పచ్చిగెలలు–బాగా పండిన గెలలు లేదా కుళ్ళిన గెలలు" ఈ మూడు క్యాటగిరిల సరుకుని విడివిడిగా గానీ లేదా కలిపి గానుగ ఆడినప్పుడు గానీ వచ్చే ఔట్‌పుట్స్ వాటి నాణ్యత ఇతరత్రా అనర్ధాలు.,దీనిపై వారు ఒక కంప్యూటర్ ప్రోగ్రామింగ్ తయారు చేశారు. పామాయిల్ గెలల నాణ్యతను మూల్యాంకనం చేసేందుకు అసొసియేట్ ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ గురంగ్‌ఎస్‌పట్‌కర్, ల సారధ్యంలో "ఇమేజ్ ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్‌ని" రూపొందించారు. వీరి ప్రయోగ ఫలితాలను 28.06.2023 తేదీన టైమ్స్ ఆఫ్‌ఇండియా దినపత్రిక వారు ప్రముఖంగా వెల్లడించారు. ఈ నిపుణులు చెప్పిందేమంటే పూర్తిగా పండిన గెలలను గానుగ ఆడితే వచ్చే క్రూడాయిల్ వంట నూనెల వినియోగానికి ఆమోదయోగ్యమన్నారు. అలానే పచ్చిగెలలైతే కేవలం ఇది కాస్మోటిక్స్ తయారీలో మాత్రమే ఉపయోగపడుతుందని, అన్ని రకాల ముడిపామాయిల్ గెలలు కలగాపులగమై గానుగలోకి వెళితే వచ్చే సిపిఓ ని అసలు వంట నూనెలకు వాడరాదని వారు బల్లగుద్ది ప్రకటించారు. మరి ఈ శాస్రీయ అధ్యయనంతో "ఆకుల బాలకృష్ణ" అభిప్రాయాన్ని పోల్చినపుడు ఈ రెండిట్లో ఏది కరెక్టో అంతా గందరగోళమే. ఈ సందర్భంగా ఇంకో ముఖ్య విషయం చెప్పాలి. ఏమాత్రం ఫ్రూట్ పాడయినా, ప్రైవేటు ఫ్యాక్టరీల వారయితే దాన్ని ఆరోగ్యంగా ఉన్న సరుకులో కలిపి గానుగ ఆడరు. సపరేట్‌గా క్రష్ చేసి, దాన్ని ఒపక్కన పెట్టుకుని క్వాలిటీ క్రూడాయిల్‌లో అప్పుడు కాస్త అప్పుడు కాస్త కలిపి అమ్ముకుంటారు. ఇది సాధారణం. ఆయిల్‌ఫెడ్‌లో కూడా ఇలాంటి ప్రాక్టీసెస్ గతంలో జరిగాయి. మరి ఈ పరిస్థితుల్లో అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో కుళ్ళిన వెయ్యికి పైగా టన్నుల ముడిసరుకుని విడిగా ఆడతారా ?ఆరోగ్యకర ఫ్రూట్‌తోనే కలిపి ఆడతారా ? అలా కలిపి ఆడితే వచ్చే క్రూడాయిల్‌ని ట్రేడర్లు ఏమాత్రం నాణ్యత చెక్ చేసుకోకుండా గుడ్డిగా కొనుగోలు చేస్తారా ? దీనిద్వారా చివరికి జరిగే నష్టం రైతుకా కాదా ? అనే కోణాల్లో రేపటినుంచీ ప్రభాతవార్త సీరియల్‌గా కథనాలు అందించడం జరుగుతుంది. ఎందుకంటే ఇది వేలాది రైతుకుంటుంబాల సమస్య కాబట్టి.

# హైకోర్టులో మట్టాకు ఊరట

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫిర్యాదు దారుడు డా. మట్టా దయానంద్ ఎస్సీ కులం కాదని, బీసీ కులానికి చెందిన వాడని ఆయన ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ గౌతమ్ విచాచరణ జరిపి డా. దయానంద్ సరైన ఆధారాలు చూపనందుకుగాను ఖమ్మం జిల్లా కలెక్టర్ గత నె లలో డా. దాయనంద్ ఎస్సీ కులం సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ డా. మట్టా దయానంద్ హై కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హై కోర్టు డా. దయానంద్‌కు హౌకోర్టులో అనుకూలంగా స్టే ఇచ్చి సోమవారం ఊరటకల్పించిందని దయానంద్ అనుచరులు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

# టిక్కెట్ టెన్షన్

**(మొదటి పేజీ తరువాయి..)**

దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించగా ఇల్లందు నియోజకవర్గం నుంచి దరఖాస్తులు దండిగా వచ్చాయి. దీంతో స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను షార్టు లిస్టు చేసి జాబితాను ఢిల్లీకి పంపించింది. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ దాదాపు అభ్యర్థుల ఎంపిక ఎంపికపూర్తి చేసిందనే చెప్పవచ్చు. అయితే జాబితా విడుదలకు సమయం దగ్గర పడుతుడడంతో కాంగ్రెస్ టిక్కెట్ ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. సీనియర్ నాయకులైన భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ సేవాదళ జిల్లా అధ్యక్షులు ఆంగోత్ దామోదర నాయక్, మరో నాయకుడు చీమల వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత జడ్‌పి చైర్మన్ కోరం కనకయ్య పేర్లను ఖరారు చేసి ఉండవచ్చుననే చెపుతున్నారు. ఈ ఆశావాహుల్లో టిక్కెట్ ఎవరిని వరిస్తుందో నియోజక వర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు వేచి చూడాల్సిందే.

# సోనియమ్మ ఇచ్చిన ఆరు హామీలపై విస్తృత ప్రచారం చేయండి

**-కాంగ్రెస్ పార్టీ అధికారమే ధ్యేయంగా శక్తివంచన లేకుండా కృషిచేయాలి**

**-కార్యకర్తలకు దిశానిర్ధేశ్యం చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

భద్రాచలం, ప్రభాతవార్త :




భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలో ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, ఏఐసీసీ అబ్జర్వర్, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి పరమేశ్వర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్య సెప్టెంబర్ 6వ తేదీన హైద్రాబాద్ తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఇచ్చినటువంటి ఆరు హామీలను వివరించారు. ఐదు మండలాలో పోలింగ్ బూత్‌లకు ఏజెంట్‌లుగా ఏర్పడిన వారు, ఏజెంట్లకు ఇంచార్జ్‌లుగా నియమింపబడిన వారు కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు నియోజకవర్గంలోని ప్రతి గడప గడపకు వెళ్ళి పథకాలు యొక్క గ్యారెంటీ కార్డులను వారికి ఇచ్చి, పథకాల గురించి వివరించి రాబోయే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో తప్పక విహార నిర్వహిస్తామని హామీ ఇచ్చి, శక్తివంచన లేకుండా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా పయనించాలని దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, ఎల్‌డీఎం కో.ఆర్డినేటర్, టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, బలుసు నాగ సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్, డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుదీర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సరెళ్ళ వెంకటేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాసమల్ల రాము, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంక శ్రీనివాస్, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, దర్శి సాంబశివరావు, లంకా శివకుమార్, కోడి చంటి, చర్ల మండల కాంగ్రెస్ నాయకులు సిద్ది గణేష్, రాకేష్, చిరంజీవి, మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, తుమ్మల రాణి, రూపాదేవి, పుట్ట జానకిరాణి, మద్దెటి జయ, సోంపాక నీరజ, హసీనా, వసీమా, నాగమణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటివద్దకే తపాలా సేవలు:ఐపిఓ సుచేందర్



**పినపాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

పోస్టల్ సేవలైన పొదుపు, బీమా సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికి భరోసా ఏర్పడుతుందని పోస్టల్ ఐపిఓ సుచేందర్ అన్నారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. పోస్టల్ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఇ.బయ్యారం క్రాస్ రోడ్డు నుంచి పినపాక, అదేవిధంగా సీతారామపురం గ్రామం వరు పోస్టల్ శాఖ అందించే సేవలపై నినాదాలు చేస్తూ మణుగూరు, పినపాక, కరకగూడెం మండలాల ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పోస్టల్ శాఖ అందిచే సేవలు వివరించారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతా 250 రూపాయలతో ప్రారంభిస్తూ లక్షన్నరకు మించకుండా పొదుపు చేసుకోవచ్చున్నారు. వీటితో పాటు టైం డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సీనియర్‌సిటిజన్ సేవింగ్స్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసాన్ వికాస పత్రం, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, ఇన్సురెన్సు సేవల వలన కలిగే ఉపయోగం వివరించారు. ఆధార్ ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా కాబట్టి ఇంటి వద్దకే వెళ్లి ఆధార్ సేవలు అందించాలని తపాలా శాఖ నిర్ణయించిందన్నారు. రూ.399 చెల్లిస్తే 10 లక్షల ప్రమాద బీమా పోస్టల్ కార్యాలయాల్లో అందుబాటులో ఉందన్నారు. అనంతరం ఎంపిపి గుమ్మడి గాంధీ మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలోపోస్టల్‌కార్యాలయాలను ప్రారంభించిందని, ఈ సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ కార్యాలయాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డంపల్లి సర్పంచ్ సునీల్ కుమార్, ఇ.బయ్యారం సర్పంచ్ కోరం రజిని, ఉప్పాక ఉప సర్పంచ్ రామరావులను సన్మానించారు. ఈ సమావేశంలో ఏంఓలు, మూడు మండలాల పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర

## రూ.12 కోట్ల 86 లక్షల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





**సత్తుపల్లి,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోమవారం విస్తృతంగా పర్యటించి గ్రామాలలో రూ. 12 కోట్ల 86 లక్షల విలువగల పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలను చేశారు ఈ దిగువ తెలిపిన గ్రామాలలో బీసీ, ఎస్సీలకు కమ్యూనిటీ హాల్స్, మరియు హెల్త్ సబ్ సెంటర్లు, సీసీ రోడ్లు, ముస్లీం మైనార్టీ కమ్యూనిటీ హాల్స్ వంటి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు వెళ్లినటువంటి ఎమ్మెలేక్య సండ్రకు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కోలాట నృత్యాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా మండలంలోని రామానగరం గ్రామంలో ప్రారంభమైన ఆయన పర్యటన గంగారం, రామ గోవిందాపురం, పాకలగూడెం, కిష్టాపురం, తమ్మూరు, సధాశివునిపాలెం, సిద్దారం, గౌరిగూడెం మీదుగా కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటన ముగిసింది. ఈ గ్రామాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారభోత్సవ కార్యక్రమాలు

ఈ విధంగా ఉన్నాయి. రామానగరంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 25 లక్షలు, సీసీ రోడ్లకు 41 లక్షలు, గంగారం గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, సీసీ రోడ్లకు రూ. 35 లక్షలు, పల్లె దవఖాణాకు రూ. 25 లక్షలు, రామగోవిందాపురంలో ఎస్టీ కమ్యూనిటీ హాలుకు రూ. 25, లక్షలు, సీసీ రోడ్డుకు రూ. 25 లక్షలు, పాకలగూడెంలో ముస్లీం మైనార్టీ కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, చిన్నపాకలగూడెంలో సీసీ రోడ్లుకు రూ. 30 లక్షలు, పెద్ద పాకలగూడెంలో సీసీ రోడ్లుకు రూ. 35 లక్షలు, కిష్టాపురంలో రూ 10 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాలు, తుమ్మూరు గ్రామంలో ఎస్సీ (మాల) కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, ఎస్సీ (మాదిగ) కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, సీసీ రోడ్లకు మరియు సైడ్ వాల్స్‌కు రూ.60 లక్షలు, తుమ్మూరు గ్రామం నుండి ఆంధ్రా సరిహద్దు ఎండపల్లి వరకు రూ. 2 కోట్ల 74 లక్షలతో బీటి రోడ్లు, తుమ్మూరు నుండి నారాయణపురం వరకు రూ. 1 కోటి 21 లక్షలతో బీటి రోడ్డు, కబరస్తార్‌కు రూ. 20 లక్షలు, సధాశివుని పాలంలో ఎస్సీ కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, సీసీ రోడ్లుకు రూ. 30 లక్షలు, సదాశివుని పాలెం నుండి తుంబూరు వరకు రూ. 2 కోట్ల 50 లక్షలతో బీటి రోడ్లు , సిద్దారం గ్రామంలో ఎ స్సీ కమ్యూనిటీహాలుకు రూ. 25 లక్షలు, ఎస్సీ కమ్యూనిటీ హాలుకు రూ. 25 లక్షలు, ఎన్టీఆర్ కాలినడకన వంతెనకు రూ. 15 లక్షలు, గౌరిగూడెంలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు, కొత్తూరు గ్రామంలో రూ. 20 లక్షలతో పంచాయతీ భవనం, రూ. 25 లక్షలతో రైతు వేధిక, రూ. 20 లక్షలతో పల్లె దవాఖణాలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం, సీఐ జె. మోహన్‌బాబు, పంచాయతీ రాజు డిఈ, ఏఈ నలిని మోహన్, వెంకటేశ్వరరావు,ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కె. రామారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వై. కళావతి, మందపాటి శ్రీనివాసరెడ్డి, బి. శ్రీనివాసరావు, పాకలగూడెం దుగ్గిరాల వాణి, కిష్టాపురం పుల్లమ్మ, తుంబూరు మోదుగు నీలిమ, తుమ్మూరు సరస్వతి దామోదర్ రెడ్డి, సిద్దారం ఎన్. ఉదయలక్ష్మీ, ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి వీరితో పాటు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, యూత్ అ ద్యక్షులు వల్లభనేని పవణ్, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకట రెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ నాయకులు పాలకుర్తి రాజు, ఎం. వాసు, ఎస్. హరికృష్ణారెడ్డి, ఎంపిటీసీలు తుమ్మూరు కృష్ణారెడ్డి, పిడుగు సత్యనారాయణ, ఇసంపల్లి వెంకటేశ్వరరావు,మోరంపూడి ప్రసాద్, మోరంపూడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌నాయక్‌కు కరాటేలో గోల్డ్‌మెడల్

**కురవి, సెప్టెంబర్25, ప్రభాతవార్త**

మండలంలోని రాజోలు గ్రామ శివారు బాలుతండాకు చెందిన భూక్య బాలునాయక్-స్వర్ణలతల పుత్రుడు భూక్య భరత్‌నాయక్ కరాటేలో గోల్డ్‌మెడల్‌ను సాదిం చాడు. హైద్రాబాద్‌లో జరిగిన 21వ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ చాంపియన్‌షిప్-2023 జాతీయస్థాయి పోటీలలో మెడల్ సాదించాడు. భరత్‌నాయక్‌ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మహార్షి విద్యాలయ చైర్మన్ సుధాఅర్జున్‌రెడ్డి, ప్రిన్సిపల్ పవన్‌కళ్యాణ్, కోచ్ అమీర్‌పాషా, ధరావత్ సురేష్‌నాయక్, భూక్య సురేందర్, యాదగిరిరావు, వేణుగోపాల్, భషిరుద్దిన్, వీరన్న, నవీన్‌రెడ్డి, రాంబాబు, సౌమ్య, భార్గవి తదితరులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ మృతి

**బోనకల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త**



మండల పరిధిలోని జానకిపురం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నబోయిన నర్సింహారావు ఆదివారం అర్ధరాత్రి మృతి చెందారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ మండల నాయకులు పలువురు దిగ్భ్రాంతి చెందారు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిశోర్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ మండలధ్యక్షులు గాలి దుర్గారావు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించారు. నర్సింహారావు లాంటి నిబద్ధత కలిగిన నాయకన్ని కోల్పోవడం కాంగ్రెస్‌కు తీరని లోటని అన్నారు. ఆయన సేవలు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం సీతానగరంలో మృతి చెందిన పల్లెపాటి కమలమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. నివాళ్లర్పించిన వారిలో సర్పంచ్ మలెంపాటి వాణి, ఉప సర్పంచ్ మేకల శరత్, సోషల్ మీడియఆ కోఆర్డినేటర్ వేల్పాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలి



**పినపాక, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ఎన్నికల విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశలోనే ఎన్నికల విధానంపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎన్నికల విధానంపై అవగాహన కల్పించారు. ఓటు నమోదు, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థుల చేత వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యం పెంపొందించేందుకఉ ఎన్నికల కమిషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం తహసీల్దార్, ఎంపిడీఓలను కళాశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుబాబు, కళాశాల అద్యాపకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కారం

## పోలీస్ కమిషనర్ ఆదేశాలు



**ఖమ్మం క్రైమ్ సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్దాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్‌స్టేషన్ల యస్‌హెచ్‌వో అధికారులకు ఆదేశించారు.




# బోధనేతర సిబ్బందికై ధరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త: ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని నడపబడుతున్న తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో బోధ నేతర సిబ్బంది పోస్టుల కొరకై ఎస్టీ, గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఔట్సోర్సింగ్ పద్ధతిన ఉద్యోగ నియామకం చేయడం కొరకు, బోధనేతర సిబ్బందిగా పని చేయుటకు అభ్యర్థుల యొక్క విద్యార్హతలతో పొందిన మార్కులు, స్థానికత ఆధారంగా ఎంపిక చేయబడునని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులు ఈనెల 25 నుండి వచ్చే నెల 5వ తేదీ వరకు ఏదైనా ఈఎంఆర్ఎస్ పాఠశాల నందు కార్యాలయం పని వేళల్లో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫారం రూ.100 చెల్లించి, దరఖాస్తు ఫారంను జాగ్రత్తగా ఎటువంటి తప్పిదములు లేకుండా పూరించి స్వయంగా సమర్పించాలని, తదుపరి అభ్యర్థుల దరఖాసుత్తను పరిశీలించిన అనంతరం వారి విద్యార్హతల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన పోస్టుల వారీగా నిబంధనలను అనుసరించి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏకలవ్య మోడల్ పాఠశాలలు 8 ఉన్నాయని, గండుగులపల్లి, ములకలపల్లి, పాల్వంచ, టేకులపల్లి, గుండాల, దుమ్ముగూడెం, చర్ల, సింగరేణి ఈ పాఠశాలల్లో మ్యాట్రిన్ మహిళకు మాత్రమే, పోద తరగతి పాసై ఉండాలని, అలాగే ఎలక్ట్రీషన్, ప్లంబర్ పదవ



తరగతి, డిప్లొమా, ప్రభుత్వ ఐటీఐలో లేదా పాలిటెక్నిక్ చేసి ఉండాలని ఆయన అన్నారు. అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు నమూనా ద్వారా మాత్రమే దరఖాస్తు చేయాలని, 21 సెప్టెంబర్ 23 నాటికి కనీస వయస్సు 18 సంవత్సరాలు ఉండాలని, గరిష్ట వయస్సు 49 సవంత్సరాలు మించకూడదని, స్థానిక గిరిజన అభ్యర్థులకు మాత్రమే ఎంపిక చేయడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. అభ్యర్థులు ఇంకా ఏమైనా వివరాల కోసం మీ దగ్గరలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లి సమాచారం తెలుసుకోవాలని ఆయన అన్నారు.

## హత్య కేసును ఛేధించిన ఎటపాక పోలీసులు

**-నలుగురు నేరస్తులు అరెస్టు**

**-వివరాలు వెల్లడించిన ఓఎస్డీ మహేశ్వర్‌రెడ్డి**

భద్రాచలం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మెడికల్ కాలనీలో ఈ నెల 9న ఒక వ్యక్తిని హత్య చేసిన వ్యక్తులను ఎటపాక పోలీసులు పట్టుకున్నట్లు ఆపరేషన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ) మహేశ్వర్‌రెడ్డి ఐపీఎస్ వెల్లడించారు. సోమవారం ఎటపాక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎటపాక మండలం తుమ్మలనగర్ అటవీ ప్రాంతంలో ఈ నెల 9న సగం కాల్చివేసిన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు కే.వీ.మహేశ్వర్‌రెడ్డి ఐపీఎస్ తెలిపారు. పూర్తి దర్యాప్తు చేపట్టగా భద్రాచలం మెడికల్ కాలనీకు చెందిన పగిళ్ల దుర్గాప్రసాద్ (35) అనే వ్యక్తిని తన తల్లిదండ్రులు ఇద్దరు కిరాయి వ్యక్తులకు రూ.3లక్షలు నగదు ఇచ్చి నలుగురు కలిసి హత్య చేసినట్లు తెలిపారు. అనంతరం ఆ మృతదేహాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతానికి తీసుకుపోయి పెట్రోల్‌తో కాల్చి వదిలేశారు. మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు పూర్తి విచారణ చేపట్టి ముద్దాయిలను అరెస్టు చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్య చేసిన వారిలో తల్లి పగిళ్ల సావిత్రి, పగిళ్ల రాము, కిరాయికి మాట్లాడుకున్న భద్రాచలానికి చెందిన గుమ్మడి రాజు, షేక్ ఆలీపాషాలను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఎటపాక సీఐ గజేంద్రకుమార్, ఎస్సై పార్థసారధి, పోలీసు సిబ్బంది సీ.హెచ్.వరప్రసాద్ పాల్గొన్నారు.

## ఆశావర్కర్‌లకు పనిభారం తగ్గించాలి

**-ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆశాకార్మికులకు పనిభారాన్ని తగ్గించాలని, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశావర్కర్‌ల సమస్యలపై రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం ములకపాడు గ్రామం వద్ద ఆశావర్కర్‌ల సమ్మె శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ .. ఆశావర్కర్‌లతో ప్రభుత్వం అధిక పనిచేపిస్తూ వేతనాలు విషయంలో అన్యాయం చేస్తుందని ఆమె ఆరోపించారు. కరోనా కష్టకాలంలో ఆశావర్కర్‌లు తమ ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను కాపాడడంలో కీలకపాత్రను పోషించారని ఆమె గుర్తుచేశారు. గ్రామాలలోని విషజ్వరాలు సోకకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలు అందిస్తున్న ఆశావర్కర్‌లకు టీఏ,డీఏలు ఇవ్వాలని, అదికారుల ఒత్తిడి, వేధింపులు ఆపాలని, యూనిఫాంలు అందించాలని కనీస వేతనం చెల్లించాలని ఆశావర్కర్‌ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, ఆశావర్కర్ యూనియన్ మండల కార్యదర్శి పీ.శిరోమని, ఎస్.రమణ, కే.సుభద్ర, డీ.చెల్లెమ్మ, ఆర్.కల్పన, ఎస్.ఉమారాణి, కే.భాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల ప్రధానోపాధ్యాయుడిగా సున్నం సమ్మయ్య ఉద్యోగ బాధ్యతలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా దుమ్ముగూడెం ఎంఈవోగా పనిచేస్తున్న సున్నం సమ్మయ్య సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎంపీయూపీఎస్ సీతారాంపురంలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ దుమ్ముగూడెం ఎంఈవోగా విధులను నిర్వహిస్తున్న సున్నం సమ్మయ్యకు పదోన్నతిపై పర్ణశాల పాఠశాలకు ప్రధానోపాధ్యాయునిగా బదిలీపై వెళ్ళారు.

## వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆదరిస్తారు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలోని ప్రజలు భారతీయ జనతా పార్టీని ఆదరిస్తారని ఆ పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా కార్యదర్శి జెట్టి వెంకటరాజు అన్నారు. మండల పరిధిలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జెట్టి వెంకటరాజు మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులకై రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బిజేపీ పార్టీని ప్రజలు ఆదరిస్తారని ఆయన అన్నారు. భద్రాచలం డివిజన్‌లోని దుమ్ముగూడెం మండలంలో అన్ని బూత్ కమిటీలు నియమించినట్లు ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరికి ఇచ్చిన పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మండల సోషల్ మీడియా కన్వీనర్ రాంబాబు, యువమోర్చా అధ్యక్షుడు ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, తెల్లం చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని పలు కాలనీలలో మంగవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. విద్యుత్ లైనల మరమ్మత్తులు, చెట్లు కొట్టడం కారణంగా కొర్రాజులగుట్ట, చర్లరోడ్డు, ఏఎంసీ కాలనీ, భగవాన్‌దాస్ కాలనీ, రాజుపేట కాలనీ, జగదీష్‌కాలనీలకు విద్యుత్ సరఫరా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఐటిడిఏ రోడ్డు, సుందరయ్యనగర్, రాజీవ్‌నగర్ ఏరియాలో అంతరాయం ఏర్పడనుందని భద్రాచలం డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## ఆధ్యాత్మిక పురాణాలపై పిల్లలకు పరీక్ష

**-గెలుపొందిన బహుమతుల ప్రధానం**

**-పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం సారపాక, శ్రీరాంపురం, తాళ్లగొమ్మూరు కాలనీలోని వినాయకుని మండపాల దగ్గర 1వ తరగతి నుండి 10వ తరగతి చదివే పిల్లలకు పరశురాం పరివార్ హిందూ సంస్థ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పరీక్ష పురాణాలు రామాయణం, మహాభారతం, వినాయకుని గురించి కొన్ని ప్రశ్నలతో కూడిన పేపర్ తయారు చేసి పిల్లలకు పరీక్ష నిర్వహించడం జరిగింది. మొదటి బహుమతి, రెండవ బహుమతి, మూడవ బహుమతి, పరీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ.. పిల్లలలోని పురాణాల మీద ఎంత ప్రతిభ ఉన్నది, లేకుంటే పురాణాల గురించి తెలుసుకుంటారు అనే దాని మీద ఈ కార్యక్రమం చేయడం జరిగిందని, మన సంస్కృతి సాంప్రదాయాలు మరుగున పడకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, పిల్లలకు పురాణాల గురించి అవగాహన కలిగించే బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రుల మీదు ఉందని, అంతేకాకుండా మేము పెట్టిన పరీక్షలో ముస్లిం, క్రిస్టియన్ పిల్లలు కూడా పాల్గొని వాళ్ల ప్రతిభ కనబరిచారని తెలిపారు. అందరూ కూడా చక్కగా పరీక్ష రాసి తెలియని విషయాలను కూడా తెలుసుకున్నారని, భవిష్యత్తులో ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్, ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, బిజ్జం అశోక్‌రెడ్డి, గణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఏ పూజ తలపెట్టిన ముందుగా తలుచుకునేది విఘ్నేశ్వరుడినే

**-హై కోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని భూపతిరావు కాలనీలో వేంచేసి ఉన్నటువంటి కూల్‌బాయ్స్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలలో భాగంగా వినాయకుని మండపంలో హై కోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్, రాధా పరమేశ్వరి దంపతులు శ్రీవరసిద్ధి వినాయకుడిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఒక్కరూ ప్రతి పూజలో మొదటిగా వినాయకుడితో మొదలుపెడతారని, ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ వినాయకుని ఉత్సవాలు జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని పిల్లలు, పెద్దలు అని తారతమ్యం లేకుండా అందరూ ఆ గణేష్‌ని పూజించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూల్‌బాయ్స్ ఏర్పాటు చేసినటువంటి గణపతి ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారని వీరందరికి ఆ గణనాధుడు మంచి విద్యాబుద్ధులు ప్రసాదించాలని ఆయన అన్నారు. కూల్ బాయ్స్ కమిటీ సభ్యులు భీమపాక రామారావు, తోకల బాలాజీ, భీమపాక మంజిత్, భీమపాక సంజయ్, జక్కుల హేమంత్, బరం నాగసాయి, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవించడం అభినందనీయం

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

నేటి తరం యువకులు పాశ్చత్య పోకడలకు దూరంగా ఉంటూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సాంప్రదయాలను గౌరవిస్తూ వాటిని ఆచరించడం అభినందనీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని నెహ్రూ బస్తి, గొల్లగూడెం, కూలీలైన్, మధర బస్తి, గాజుల రాజాం బస్తి, రామవరం, పెద్ద బజార్, హనమాన్ బస్తి, గంగాభిషన్ బస్తి, ప్యూన్‌బస్తిల్లో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాతో కలిసి కూనంనేని సందర్శించారు. స్థానికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవాల్లో యువకులే అగ్రభాగాన నిలుస్తూ యువశక్తిని చాటుతున్నారని అన్నారు. అన్ని కులాలు, మతాలు ఒక్కతాటిపైకి తెచ్చి ఉత్సవాల్లో భాగస్వామ్యం చేస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తమవంతు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జక్కులరాములు, బండి రమేష్, రాధారపు లింగేష్, ధనలక్ష్మి, వేల్పుల భాస్కర్, బాజోజు రవి, సిహెచ్.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండపాలను సందర్శించిన ఉత్సవ కమిటీ

*చుంచుపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త*

మండలంలోని ఎస్‌కె.నగర్ పంచాయతీలో గల బాదవత్ తండా, అంబేద్కర్ సెంటర్, రామాంజనేయ కాలనీ, పంచాయతీల్లో గల వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలు గణేష్ మండపాలను గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కె.రంగాకిరణ్ సందర్శించారు. విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, ఉప కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గౌతంపూర్ ఏరియాలో దీన్‌దయాళ్ జయంతి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

చుంచుపల్లి మండలం గౌతంపూర్ ఏరియాలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని మండలాధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు ఆయన పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలు నివాళ్లర్పించారు. అనంతరం మొక్కలు నాటారు.

## విధుల్లో చేరిన పిజి హెచ్‌ఎంలు

*మధిర, సెప్టెంబర్25ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు(పిజిహెచ్‌ఎం)గా పదోన్నతి పొందిన వారు సోమవారం విధుల్లో చేరారు. ఈక్రమంలో మధిర మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల్లో నూతనంగా పోస్టింగ్‌లు పొందిన వారు విధులకు హాజరయ్యారు. మధిర (హెచ్‌డబ్ల్యూ) ఎన్.విజయశ్రీ. జిలుగుమాడు జడ్పీఎస్ఎస్ బి.జవహర్, చాట్ల సాధుసమాధానం(మడుపల్లి),పివిఎల్‌డిప్రసాద్(మహాదేవపురం),ఎస్.శైలజకుమారి(ఇల్లూరు),చెరుపల్లిశ్రీహరి(మాటూరు),పి.భీమరాజు (మర్లపాడు) కె.నారాయణదాసు (నిదానపురం)లు విధుల్లో చేరిన వారిలో ఉన్నారు. మండల పరిధిలోని ఖమ్మంపాడు(యుపిఎస్)లో పనిచేస్తున్న ఎస్‌కె.నాగుల్‌మీరా మెదక్‌జిల్లాకు, మడుపల్లిలో పనిచేస్తున్న వై.పద్మావతి భూపాలపల్లి జిల్లాలో పిజిహెచ్‌ఎంలుగా పదోన్నతిపొంది బదిలీ అయ్యారు. కొత్తగా పిజిహెచ్‌ఎంలుగా బాద్యతలను చేపట్టిన వారికి మండల పిఆర్‌టియు, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాలు అభినందనలు తెలిపాయి.

## ముత్తవరపురాణి'కి నాయకుల నివా ళి



*మధిర, సెప్టెంబర్25ప్రభాతవార్త*

మధిర మున్సిపల్ 20వవార్డు కౌన్సిలర్ దివంగత ముత్తవరపురాణి అనతికాలంలో ప్రజాసమస్యలపై స్పందించిన తీరు స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్‌ఛైర్మన్‌లింగాలకమల్‌రాజ్ అన్నారు. సోమవారం రాణి ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పలువురు కౌన్సిలర్‌లు,నాయకులతో కలిసి నివాలుర్పించారు. ఆమె భర్త మండల బిఆర్‌ఎస్ నాయకుడు ముత్తవరపుప్యారి,కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన తన సంతాపాన్ని వ్యక్తం చేసారు. ముత్తవరపురాణి కౌన్సిలర్‌గా ప్రజాసేవ చేసేందుకు బాద్యతాయుతంగా కృషిచేసారన్నారు.




## పాఠశాల విద్యే విద్యార్థుల భవిష్యత్‌కు పునాది



*మధిర, సెప్టెంబర్25ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరి భవిష్యత్‌ను నిర్దేశించేది విద్యేనని దానికి మూలం పాఠశాల తరగతిలో నేర్చుకున్న విషయపరిజ్ఞానమే మూలమని మాటూరు ఉన్నతపాఠశాల హెచ్‌ఎం చెరుకూరుశ్రీహరి అన్నారు. సోమవారం పాఠశాల హెచ్‌ఎంగా విధుల్లో చేరిన సందర్భంగా పాఠశాల విద్యార్థి పూలజస్వంత్ జన్మదినాన్ని పురష్కరించుకుని అతని తల్లితండ్రులు పాఠశాల విద్యార్థులకు అన్నవితరణను చేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యతో పాటు సామాజికబాద్యతల పట్ల అవగాహన భవిష్యత్ జీవితపు ఉన్నతిపై లక్ష్యం ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే ఈ అలవాట్లు ఆశయం అలవడేలా ఉపాధ్యాయులతో పాటు తల్లితండ్రులు బాద్యత నిర్వహించాలని, తద్వారానే దేశానికి నిజమైన మానవవనరులను అందించగలుగుతామన్నారు. ఆడంబరాలకు పోకుండా తనతోటివారికి అన్నవితరణ చేసేలా జస్వంత్ చూపిన చొరవ అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పూల పాండురంగారావు, రాజేశ్వరి,కుటుంబసభ్యులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన 'భరత్' లఘుచిత్రం




*మధిర, సెప్టెంబర్25ప్రభాతవార్త*

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రజల్లో ఓటుపై అవగాహన కల్పించే చర్యల్లో బాగంగా నిర్వహించిన లఘుచిత్ర ప్రదర్శనల్లో మధిర పట్టణానికి చెందిన భరత్ ఈటెక్నోస్కూల్ విద్యార్థులచే ప్రదర్శించిన స్కిట్ రాష్ట్రస్తాయి ఎంపికకు అర్హత సాధించింది. సోమవారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ సమక్ష్యంలో పాఠశాల విద్యార్థులు ఓటుహక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటే ప్రజలకున్న వజ్రాయుధం వంటి అంశాలను ప్రతిబింభించేలా ప్లకార్డులతో వాయిసోవర్‌తో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈపాఠశాల విద్యార్థులు గత ఎన్నికల సందర్భంగా కూడా రాష్ట్రస్థాయిలో ఎన్నికల కమీషన్ నిర్వహించిన పోటీల్లో పాల్గొనడం, బహుమతిని సాధించడం గమనార్హం. విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్ శీలంవెంకటరెడ్డి,విద్యాలత అభినందించారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:*

అర్హులైన జర్నలిస్టులకు ఏండ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్‌పై మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఇండ్ల స్థలాలకు జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు సుధీర్ఘకాలంగా పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించడం లేదని అన్నారు. జర్నలిస్టులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నా వారిపట్ల వివక్షత ప్రదర్శిస్తున్నారని, మంగళవారం జరిగే ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈ అంశంపై చర్చించి పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని అన్నారు.

# ప్రజల మధ్యే ఉంటూ ... ప్రజల కోసం పనిచేశా

**ఎమ్మెల్యేగా కాకుండా సామాన్యుడిలా పని చేశా**

**పలు గ్రామాలలో జరిగిన సమావేశాలలో ఎమ్మెల్యే**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:*



సత్తుపల్లి ఎమ్మెల్యేగా గెలిచి మీ అందరి ఆశీర్వచనాలతో ఈ నాలుగున్నరేళ్లపాటు మీ మధ్యే ఉంటూ మీకు అవసరమైన పనులు చేస్తూ మీ మధ్యే ఉన్నానని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలంలో రూ. 12 కోట్ల 86 లక్షల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం పలు గ్రామాలలో సోమవారం జరిగిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పై విధంగా అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో తనను ఆదరించి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, తానెప్పుడు కూడా ఎమ్మెల్యే హోదాతో ఎవరినీ కక్ష్య సాధింపు చర్యలతో కానీ, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం వంటి పనులు తాను ఏనాడు చేయలేదని ఓ సామాన్యడిలా మీ మధ్యనే కలిసి మెలసి ఉన్నానని, ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో సత్తుపల్లి నియోజకవర్గంలో రూ. 1000 కోట్లతో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల మద్యే ఉంటూ ప్రజల కోసం పని చేసే నన్ను నాలుగోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని, మూడవ సారి సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల కోసం పథకాలు పెట్టలేదని, ప్రజల అవసరాలు గుర్తించి వారి అభివృద్ధే ధ్యేయంగా పార్టీలకు అతీయుతంగా పథకాలు ప్రజలకు అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. 50 ఏళ్లపాటు పరిపాలించిన కాంగ్రెస్ ఆనాడు అమలు చే యలేని పథకాలు నేడు 6 గ్యారెంటీ పథకాలు కరపత్రాల పేరుతో మీ ముందుకు వస్తున్నారని ఇట్టి పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎందుక ప్రవేశ పెట్టడం లేదని అన్నారు.

**నియోజకవర్గంలో అభివృద్ధిలో కొత్తూరు నెం: 1**

సత్తుపల్లి నియోజవకర్గంలో కొత్తూరు గ్రామ పంచాయితీ అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో ఉందని, ఈ పంచాయితీలో జిల్లాలోనే రెండు స్లారు ఉత్తమ పంచాయతీగా ఎంపికైందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. కొత్తూరు గ్రామ పంచాయతీ ఎ న్నికల సమయంలో సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డిని గెలిపిస్తే ఈ పంచాయితీని నేను దత్తత తీసుకొని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తానని ఆనాడు వాగ్దానం చేశానని, ఆ వాగ్దానం మేరకే ప్రజలు గెలిపించినందుకు ఈ గ్రామ పంచాయతీలో మట్టి రోడ్డు అనేది లేకుండా పంచాయతీలో అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా చేసి నియోజకవర్గంలో మట్టి రోడ్డు లేనటువంటి పంచాయితీలలో కొత్తూరు గ్రామ పంచాయితీ నెంబర్ వన్‌గా నిలిచిందని, ఈ పంచాయితీ పాలకవర్గానికి గ్రామ ప్రజలు అండదండగా ఉంటూ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. అభివృద్ధిలో నూటికి నూరు శాతం పంచాయితీ అభివృద్ధి సాధించడం పట్ల జిల్లా స్థాయిలో ఈ పంచాయితీని రెండు సార్లు ఉత్తమ గ్రామ పంచాయితీగా ఎంపిక చేసి సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు.రూ 6 కోట్లతో 4 లైన్ల రోడ్లు వెడల్పును ఆంజనేయ స్వామి ఆలయం వరకు, సెంట్రల్ లైటింగ్ కూడా ఏర్పాటు చేయడానికి ఈ నెలాఖరులో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే సండ్ర అన్నారు. గ్రామ పంచాయితీ అభివృద్ధికి గాను ఎమ్మెల్యే సహాయ, సహకారాలు అందించిన సండ్ర వెంకట వీరయ్యకు, సీఎం కేసీఆర్‌కు సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు,ఎంపిపి దొడ్డా హైమావతి శంకర్‌రావు, జెడ్పిటీసీ కె. రామారావు, డిప్యూటి డిఎంఅండ్ హెచ్‌ఓ సీతారాం, గంగారం డా. అవినాష్, ఏడిఏ నర్సింహారావు, ఏఓ శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ డిఈ, ఏఈ నలినీ మోహన్, వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.




# ఐడీవోసీలో దివ్యాంగ ఓటర్లకు అవగాహన

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు ఓటరుపై అవగాహన కార్యక్రమాన్ని పాల్వంచలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి స్వర్ణలత లెనీనా మాట్లాడుతూ... సాధారణ ఓటర్లుగా నమోదు అయిన దివ్యాంగులు ఎవరైనా ఉంటే వారు దివ్యాంగ ఓటర్లుగా నమోదు కావాలని అన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలనే దివ్యాంగులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈవీఎం, వీవీప్యాట్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులు అందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకొని వందశాతం ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో దివ్యాంగుల కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో ర్యాంపు సౌకర్యం, వీల్ చైర్‌ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ ఆఫీసర్ త్రినాథ్‌బాబు, కొత్తగూడెం మున్సిపల్ మేనేజర్ ఎల్వీ సత్యనారాయణ, టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్, కళాబాబు, వరప్రసాద్, నరేష్, వికలాంగులు పాల్గొన్నారు.




## నూతన బంజారా సంఘం కార్యాలయం ప్రారంభం

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



జిల్లా సేవాలాల్ సేన లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు భట్టు హుస్సేన్ నాయక్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి భట్టు అరుణ్ నాయక్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం గ్రామ పంచాయతీలోని బంజారాసంఘం కార్యాలయం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సేవాలాల్‌సేన జిల్లా అధ్యక్షుడు బర్మావత్ హరినాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరమ్మ యాడీ తుల్జా భవాని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, బంజారాల సంస్కృతి సంప్రదాయాలను బంజారా సోదరులకు తెలియపరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్యా ప్రసాద్, బోడా శ్రీను, బట్టు అరుణ్ నాయక్, రామచంద్ర నాయక్, బద్రు నాయక్, వెంకటేష్, ధరావత్ కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి : ఎమ్మెల్యే మెచ్చా

ములకలపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :



నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ అంటే అభివృద్ధి...అభివృద్ధి అంటే బీఆర్ఎస్ అని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ములకలపల్లి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించి రూ.2.01కోట్లతో 14 సీసీ రోడ్లను ప్రారంభించారు. పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు, నాయకులు పూలు చల్లి స్వాగతం పలికి జగన్నాధపురం వద్ద గజమాలతో సత్కరించారు. తొలుత పలువురు గ్రామస్థులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి అభివృద్ధి పరుగులు పెట్టించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ములకలపల్లి ప్రధాన సెంటర్‌లో భారీ మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మట్ల నాగమణి, జడ్పీటీసీ సున్నం నాగమణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి

ములకలపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో గణేష్ మండపాల్లో గణనాథులను మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు సోమవారం దర్శించారు. అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. తొలుత ఉత్సవకమిటీల నిర్వాహకులు తాటికి ఘనస్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాదె తిరుపతిరెడ్డి, గుంపుల రవితేజ, సురభి ప్రణయ్, కందుకూరి ప్రశాంత్, కేతన్‌రెడ్డి, వినోద్, గూడూరి అనిల్, పవన్, కొల్లి హరీష్, మహేష్, సాయి, అనుదీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గుతండాలో అన్నదానం

పాల్వంచ, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ పట్టణం నవభారత్ జగ్గుతండాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎడవల్లి సుశీల ప్రారంభించారు. విఘ్నేశ్వరుని ఆశీర్వాదంతో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని, అన్నదానం చేయడం ఎంతో పుణ్యమని అన్నారు. సేవ్యా, తదితరులు పాల్గొన్నారు.

## దీన్‌దయాళ్ జయంతి వేడుకలు

పాల్వంచ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పాల్వంచలో బీజెపి ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. బీజెపి జిల్లా మాజీ అధ్యక్షులు, ఐకార్ సభ్యులు బైరెడ్డి ప్రభాకర్ మాట్లాడుతూ దీన్‌దయాళ్ ఏకాత్మ, మానవతా వాదం అనే గొప్ప సిద్ధాంతం ఆవిష్కరించారన్నారు. దీన్‌దయాళ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, మాలోత్ ప్రశాంత్, మాదారపు లక్ష్మణ్, పాపావత్ నరేందర్, సాగంటి వెంకటేష్, హథీరాం, కిశోర్, అజయ్, శ్రీను శేఖర్ కిట్టు, కిరణ్ ఆశోక్ పాల్గొన్నారు.

## అన్నిదానాల్లో అన్నదానం మిన్న

కొత్తగూడెంటౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని బహుజన్ సమాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని 30వార్డు మధుర బస్తీలో వినయ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వినయ్, సోను, అనురాగ్, బన్ను, శివ తదితరులు పాల్గొన్నారు.

## దీన్‌దయాళ్ జయంతి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త



కొత్తగూడెంలోని బిజెపి కార్యాలయంలో సోమవారం దీన్‌దయాళ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కె.వి.రంగాకిరణ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరి, యడవల్లి శ్రీనివాస్, లక్ష్మీదేవిపల్లి మండలాధ్యక్షుడు పైడిపాటి రవీందర్, చుంచుపల్లి మండలాధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నాళ్ల సోమసుందర్, ఓబిసి మోర్చా జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కటికాల రంజిత్ కుమార్, పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించిన ఉత్సవ కమిటీ సభ్యులు

పాల్వంచ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పాల్వంచ వికలాంగుల కాలనీ, పాత పాల్వంచ, రామనంద దీర్ఘ కాలనీలోని గణేష్ మండపాలను కొత్తగూడెం, పాల్వంచ ఉత్సవ సమితి అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్, పాల్వంచ ఉత్సవ కమిటీ అధ్యక్షులు చింతచెరువు శ్రీనివాసరావులు సోమవారం సందర్శించారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు గడిదేసి వెంకటేశ్వర్లు, రాపాక రమేష్, అలువాల సందీప్ కుమార్, కటికల రంజిత్, జల్లారం శ్రీనివాస్, భరత్, అజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిటీసి కొల్లుపద్మ దంపతుల పూజలు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపిటిసి కొల్లు పద్మ దంపతులు, వారి కుటుంబ సభ్యులు గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి కుటుంబ సభ్యులతో పాటు బ్యాంకఆఫ్ బరోడా క్యాషియర్ సునీల్ దంపతులు, అసిస్టెంట్ మేనేజర్ సంపత్ కుమార్, పావని, కియాన్స్ కుమారి, లావణ్య, పద్మ, వసంత, జ్యోతి, శైలజ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ఎస్అండ్‌పీసీ కార్యాలయంలో అన్నదానం



కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త: ఎస్అండ్‌పీసీ కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్ఓటు జీఎం కోటిరెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మధుకర్, తావుర్యా, కార్మిక సంఘాల నాయకులు వీరస్వామి, ఆంజనేయులు, మొగిలిపాక రవి, విజయగిరి శ్రీనివాస్, బిక్షపతి, ఎస్అండ్‌పీసీ నుంచి మోహన్‌రెడ్డి, జనార్ధన్, చంద్రమోహన్, రాజేష్, విజయ్, కుమార్, హానుక్ రాజ్, మల్లికార్జున్, శ్రీనివాస్, నిమ్మల రాజు, చెరిపల్లి నాగరాజు, శ్రీనివాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలన్నింటిని వర్తింపజేయాలి

జూలూరుపాడు, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలు మైదాన ప్రాంతంలో గత పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, రాష్ట్రంలో సుమారు 25 వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, వీరంతా మహిళా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని, సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు పూనం ఝాన్సీ అన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహిస్తున్నటువంటి ఆశా వర్కర్ల నిరవదిక సమ్మెలో భాగంగా పూనెం ఝాన్సీ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా నేటికీ ఆశా వర్కర్ల పట్ల చిత్తశుద్ధి చూపట్లేదని అన్నారు. గౌరవ వేతనం పేరుతో బతకాలని అంటున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒక కుటుంబం బతకాలంటే కనీసం నెలకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని తేల్చి చెప్పారు. ఆశా వర్కర్లు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజా సేవలు చేస్తున్నారని, కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో నీలిమ, వసుంధర, లక్ష్మీదేవి, లక్ష్మీ, భీమిలి, రామిని పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

చంద్రుగొండ, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



పంచాయతీరాజ్ విభాగంలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు ఎంపీడీవో రేవతి, సర్పంచ్‌ల మండల అద్యక్షుడు రణ్యాలను కలిసి సమ్మె నోటీసును అందించారు. జిల్లాలో ఈ పంచాయతీ అప్లికేషన్లను పర్యవేక్షించడానికి 2012-13 సంవత్సరంలో జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్లని, 2014-15లో పూర్తి స్థాయిలో ప్రారంభించడం జరిగిందని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. 1172 మంది ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ పంచాయతీ అప్లికేషన్‌పై అనుభవం గడించి ఉన్నందున అవుట్ సోర్సింగ్ పద్ధతిలో మళ్లీ విధుల్లోకి చేరిన తమకు న్యాయం చేయాలని కోరారు.

## గణపతి మంటపాల్లో అన్నదానం

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాల మంటపాల్లో అన్నదానంతో గణపతి సాక్షాత్కారం లభిస్తుందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాత పాల్వంచలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు బత్తుల మధుచంద్ ఎంబీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవ మంటపాల్లో ప్రముఖ అర్చకులు కందాల ఆనంద్‌కుమారా చార్యులు ప్రత్యేక పూజలు చేశారు. సుమారు 3 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. పట్టణ ఎస్సై బాణాల రాము కూడా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్, కొత్వాల సత్యనారాయణ, బత్తుల మధుచంద్, గందమళ్ల రాజయ్య, పుష్పాల కృష్ణ, కిలారి సుజాత, బత్తుల మంగా, ఆవుల వీరమ్మ, బర్ల ప్రమీల, అర్చన, గుగులోత్ మంగ్యా, కళావతి, వానపల్లి రామ, కోసూరి భవాని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జోనల్ స్థాయి గేమ్స్ ప్రారంభం

**- పాల్గొన్న ఎంఈవో జుంకీలాల్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండలంలోని ధన్బాద్ పంచాయతీలో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో రెండు రోజులపాటు జరిగే ఐదు మండలాల కొత్తగూడెం జోనల్ గేమ్స్ (కొత్తగూడెం, చుంచుపల్లి, సుజాతనగర్, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి) సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంఈవో జుంకీలాల్, కో కన్వీనర్ సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి, కన్వీనర్ జెడ్పీ హెచ్ఎస్ ప్రిన్సిపాల్ బాలాజీ, ధన్బాద్ సర్పంచ్ రాందాస్, ఉప సర్పంచ్ రవి, పీఈటీ రామ చంద్రరావు, నాగేశ్వర రావులు పాల్గొని పోటీలను ప్రారం భించి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు.






## కార్మికుల సమస్యలపై వినతి

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడుఎండీ రజాక్ వినతి పత్రాన్ని అందించారు. ఏరియా జీఎం శాలెంరాజును కలిసి పలు సమస్యలను విన్నవించారు. సింగరేణి వ్యాప్తంగా సేఫ్టీ వీక్‌ను అక్టోబర్ 11వ తేదీ నుంచి నిర్వహించాలని కోరారు. అక్టోబర్‌లో దసరా పండుగ సందర్భంగా నవరాత్రి ఉతనసవాలు ఉన్నందున సేఫ్టీ వీక్‌ను వాయిదా వేయాలని కోరారు. అదే విధంగా పీవీకే బంకర్ నుంచి బొగ్గును లోడ్ చేసుకున్న లారీ టిప్పర్లను వీకే7, పీవీకే 5 రోడ్ వెంబడి మళ్లించడం జరిగిందని, దీనివల్ల డ్యూటీకి వెళ్లే కార్మికులకు ఆక్సిడెంట్‌లు జరుగుతున్నాయని, ఆక్సిడెంట్‌లను నివారించేందుకు బొగ్గు లోడ్ టిప్పర్లను పాత సీఎస్‌పీ రోడ్ వెంబడి పంపించాలని అన్నారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్‌ను బర్తరఫ్ చేయాలి

**- గ్రూప్ వన్ పరీక్షలో నష్టపోయిన ఒక్కొక్క అభ్యర్థికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25 - ప్రభాతవార్త:



అవినీతికి అడ్డాగా మారిన టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలని, గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ఎగ్జామ్ మళ్లీ రద్దు కావడంతో అబ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రాకామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడినడ, సీఎం కేసీఆర్ కుటుంబం కలిసి మార్కెట్‌లో చేపలను అమ్మినట్లుగా టీఎస్పీఎస్సీలో జరిగే పరీక్షల ప్రతీ ప్రశ్నాపత్రాలు అమ్ముతున్నారని ఆరోపించారు. ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు కష్టనష్టాలకోర్చి డబ్బులు పంపిస్తుంటే నిరుద్యోగులు ఏండ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, కానీ కేసీఆర్ నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసుపాక వెంకటరమణ, గాడిద దామోదర్, గంధం మల్లికార్జున్‌రావు, బండి రమణి, తంబర్ల నరసింహారావులు పాల్గొన్నారు.



# పోరు తెలంగాణకు గద్దర్ గొంతే ఆయుధం

**- స్మారక స్ఫూర్తి సదస్సులో వక్తలు**





కొత్తగూడెం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త: తెలంగాణ పోరాట ఉద్యమానికి గదర్ గొంతుక ఆయుధం అయిందని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. బతికున్నంతకాలం తన పాట, ఆట, మాటలను ఆయుధంగా మలిచి, సమాజంలోని పీడిత తాడిత అణగారిన వర్గాలను ఆదరించి పోరాడే తత్వాన్ని నేర్పిన గద్దర్ ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని వారు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన గద్దర్, జహీర్ ఆలీ ఖాన్‌ల సంస్మరణ సభలో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ... గద్దర్ కుటుంబానికంటే సమాజాన్నే ఎక్కువ ప్రేమించాడని, సమాజం అంటే ఏంటో మాకు నేర్పాడని, సమాజం కోసం బ్రతకడం తెలియజేశారని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ప్రొఫెసర్ కోదండరాం, ఒతకింద కాశీం, ప్రజాకవి వాగ్గేయకారుడు జయరాజు, రాములు, పోట్ల నాగేశ్వరరావు, సాదినేని వెంకటేశ్వరరావు, అవునూరు మధు, కాసాని ఐలయ్యలు పాల్గొని మాట్లాడారు.



## సైబర్ నేరాల నియంత్రణకు ప్రచార రథం

**- ప్రారంభించిన డీఎస్పీ రెహమాన్**

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త: సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా కొత్తగూడెం వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ అబునదల్ రెహమాన్ ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఈ రథాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, సైబర్ నేరగాళ్లు కొత్తనత పద్ధతుల్లో ప్రజల బ్యాంకు ఖాతాల్లో సొమ్ము కాజేస్తున్నారని, ఈ నేరాల నియంత్రణకు తెలంగాణ పోలీస్ శాఖ నిత్యం ప్రజలను వివిధ రకాల ప్రచారాలతో అప్రమత్తం చేస్తూనే ఉందని అన్నారు. ప్రతీ ప్రాంతంలో నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఇందులో భాగంగానే సైబర్ నేరాల నియంత్రణకు ప్రచార రథాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఎం.కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25

రాష్ట్ర పురపాలక, ఐటీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును సోమవారం హైద్రాబాద్ సెక్రటరియేట్ నందు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా పర్యటనకు రావాల్సిందిగా మంత్రి కేటీఆర్‌ను ఆహ్వానించారు. అనంతరం మణుగూరు మున్సిపాలిటీతోపాటు పినపాక నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరినట్లు, తప్పకుండా జిల్లా పర్యటనకు వస్తానని, మణుగూరు మున్సిపాలిటీ, పినపాక నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేస్తానని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## 800 మందికి ఇండ్ల స్థలాలు పంపిణీ



**- అందజేసిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త: కొత్తగూడెం ప్రజల కళ్లల్లో వెలుగులు నింపడమే నా ధ్యేయం అంటూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో అంగరంగ వైభవంగా, కనుల విందుగా ఒక పండుగ వాతావరణంలోని కొత్తగూడెంలోని 800 మంది కుటుంబాలకు ఇండ్ల స్థలాలను ఆయన పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి 75 చదరపు గజాల స్థలం పంపిణీ చేస్తున్నామని, 800 మంది ఇండ్ల స్థలాల పంపిణీకి సుమారు 22 ఎకరాల భూమిని కేటాయించామని, దీని విలువ రూ.100 కోట్లు ఉంటుందని అన్నారు. ఇళ్లులేని ప్రతీ పేద వాడికి ఇండ్లు దశల వారీగా కేటాయిస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొత్తగూడెం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, దేశంలోనే ఆదర్శ పథ కాలు కేసీఆర్ పథకాలని, ప్రతీ గడప గడపకు కేసీఆర్ పథకాలు అందుతాయని అన్నారు. ఎవరెన్ని కుట్రలు, చేసిన ఎన్ని కుతంత్రాలు పన్నినా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, కాసుల వెంకట్, ఎంఎ రజాక్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, బీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్, సుందర్ రాజు, కంభంపాటి దుర్గాప్రసాద్, విజయ్, భవా ని, గౌస్, మజీద్, ఖాజా షరీఫ్, సూరిబాబు, రాజేందర్, కొయ్యడ శ్రీను, కూరపాటి సుధాకర్ పాల్గొన్నారు.

## సహకార సంఘంలో రూ.5 కోట్ల రుణమాఫీ నిధులు జమ

కొత్తగూడెం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:



కొత్తగూడెం ప్రాథమిక సహకార పరపతి సంఘంలో సుమారు రూ.5 కోట్ల రుణమాఫీ నిధులు జమ అయినట్లు కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో సంఘం పరిధిలో 2018లో రుణం తీసుకున్న 3082 మంది రైతులకు రూ.10 కోట్ల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, 1818 మంది రైతులకు గాను సుమారు రూ.5 కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్సు, 1బీ జిరాక్సు, ఆధార్ కార్డు జిరాక్సులు ఇచ్చి రుణం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి జగన్నాథరావు, డైరెక్టర్లు వేలునవల మల్లేష్, అమృతరావు, చందర్, తీట్ల విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**- ప్రతిపల్లెలో డిక్లరేషన్స్, 6-గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించాలి**

**- పినపాక నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, కర్ణాటక మాజీ మంత్రి పరమేశ్వర్‌నాయక్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 : ప్రతి ఒక్క కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ప్రతిపల్లెలో కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించాలని డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, కర్ణాటక మాజీ మంత్రి పరమేశ్వర్‌నాయక్ అన్నారు. సోమవారం మణుగూరు మండల కేంద్రంలో హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు కాంగ్రెస్‌పార్టీ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్క కార్యకర్త గ్యారంటీ పథకాలను ప్రతిగ్రామానికి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అందరూ కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అన్ని మండలాల్లో బూత్ కమిటీలు పటిష్టంగా ఉండాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, 6 గ్యారంటీ కార్డు పథకాలు జనంలోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అందరూ సమన్వయంతో గెలుపు కోసం కష్టపడాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. సమన్వయంతో నాయకులు, కార్యకర్తలు గ్యారంటీ పథకాలను ప్రతిఇంటికి తీసుకెళ్లి వివరించి కాంగ్రెస్ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్‌పార్టీ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు, పోలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్‌గాంధీ, మహ్మద్‌ఖాన్, కొర్సా ఆనంద్, పీరినాకి నవీన్, రాజు, కేవీ రావు, అన్నిమండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం రూ.1,07,46,530లు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భక్తులు హుండీలలో సమర్పించిన కానులను సోమవారం దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఆధ్వర్యంలో దేవస్థాన సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,07,46,530లు సమకూరిందని, వీటిలో యూ.ఎస్.డాలర్లు 100, ఆస్ట్రేలియా డాలర్ 50, కనడా వింగ్ట్ డాలర్ 20, అరబ్ ఇమిరేట్స్ ధిరామ్స్ 10, సింగపూర్ డాలర్స్ 10, ఇంగ్లాండ్ పౌండ్స్ 10, నేపాల్ రూపీస్ 25, ఇంగ్లాడ్ పౌండ్స్ 5, ఓమాన్ బైసా 100, మలేషియా రింగిట్స్ 1లు వచ్చాయని వివరించారు. చివరిగా శ్రీస్వామి హుండీ ఆదాయాన్ని 26.07.2023న లెక్కించడం, జరిగిందని, 61 రోజుల ఆదాయం రూ. 1,07,46,530లు సమకూరిందని వెల్లడించారు.

# ఆదాయ పన్ను చెల్లింపుదారులు నిబంధనలు పాటించాలి

## ఐటీ రిటర్న్స్ సమర్పించేలా చర్యలు తీసుకోవాలి

### అవగాహనా సదస్సులో కమిషనర్ బి బాలకృష్ణ



**ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
ఆదాయ పన్ను చెల్లింపుదారులకు కొత్త నిబంధనలపై అవగాహన కల్పించి సరైన సమయంలో ఐటి రిటర్న్సు సమర్పించేలా చర్యలు తీసుకొని కొత్త నిబంధనలపై విస్తృత స్థాయిలో ప్రచారం గావించడం ద్వారా స్వచ్ఛంద సంస్థలు పామ్ 10 ఏ తప్పనిసరి సమర్పించాలని, ఆదాయపు పన్ను (ఎగ్జెమ్షన్స్) కమిషనర్ బి బాలకృష్ణ తెలిపారు. సోమవారం ఖమ్మం నగరం సీక్వెల్ రీసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో కమీషనర్‌లు సదస్సుకు విశిష్ట అతిథులు ఏపీ, తెలంగాణ, ఒడిస్సా ఆదాయపు పన్ను (ఎగ్జెమ్షన్స్) కమిషనర్ బి బాలకృష్ణ దాయరపు పన్ను (మినహాయింపులు) హైదరాబాద్ రేంజ్ జాయింట్ కమిషనర్ ఏ కోటేశ్వరమ్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చిన వారందరూ పన్ను చెల్లించే విధంగా ఐటీ రిటన్స్‌పై అవగాహన సదస్సు పన్నుల చెల్లింపులో పారదర్శకత పెంచేందుకే సదస్సును నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛంద ఆద్యాత్మిక సంస్థలకు సంబంధించొఇ ఆదాయపు పన్ను చట్టంలో ఇటీవల చేసిన సవరణలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఐటీ శాఖ ఆధ్వర్యంలో ఔట్‌రిచ్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. స్వచ్ఛంద ధార్మిక సంస్థల ఆదాయ పన్ను మినాహాయింపులు, చెల్లింపు చట్టంలో చేసిన నూతన మార్పు ఫామ్ 10 ఏ దాఖలు చేయడానికి గడువు పొడిగింపుపై విస్తృతస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఈ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేకంగా స్వచ్ఛంద సంస్థలను ప్రభావితం చేసే చట్టంలో కొత్త నిబంధనలను తెలిపారు. పన్ను చెల్లింపుల్లోను రాయితీ పొందడంలో తలెత్తే చిక్కులను, ప్రత్యేకించి సంస్థల నిర్వహణపై ప్రభావం చూపే అంశాలపై అమూల్యమైన సూచనలు, సలహాలు అందజేశారు. స్వచ్ఛంద సంస్థలు సమర్పించే పత్రాలలో ఫామ్ 10 ఏ ప్రధానమైనదన్నారు. ధరఖాస్తు దాఖలు చేయడానికి గడువు పొడిగింపు వంటి ప్రధాన అంశాల మీద సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 30న నిర్ణీత గడువులోపు ధరఖాస్తు చేయని పక్షంలో ఐటీ చట్టం సెక్షన్ 115 టీడీ ప్రకారం 45శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రధాన ట్రస్ట్ మెంబర్ పన్ను చెల్లింపుకు బాధ్యులు అవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సంస్థల నిర్వాహకుల సమస్యలు అపోహాలు, అనుమానాలను నివృత్తి చేశారు. సంస్థల నిర్వాహకుల సందేహాలకు స్పష్టమైన వివరణను



ఇస్తూ సదస్సుకు హాజరైన వారికి విలువైన సమాచారం అందించారు. దార్మిక రంగంలో ఇన్‌కంట్యాక్స్ చెల్లింపు రాయితీలలో పారదర్శకతను ప్రోత్సహించడానికి శాఖ నిబద్దతను ప్రతిబింబించేలా, నిబంధనలకు అనుగుణంగా ఈ సదస్సును సమర్దవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పన్నుల ఎగ్జెమ్షన్స్‌లో పూర్తిస్థాయిలో చైతన్యపరిచారు. సంస్థలను సమర్దవంతంగా నిర్వహిస్తూ సామాజిక సేవలను కొనసాగించేలా ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదాయపు పన్ను అధికారి కె సాయికుమార్ నేతృత్వంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఔట్‌రిచ్ కార్యక్రమానికి ఇన్‌కమ్‌ట్యాక్స్ అధికారులు సిద్దం విజయ్‌కుమార్, సూర్యనారాయణమూర్తి, ఇన్‌కమ్‌ట్యాక్స్ ఇన్సిపెక్టర్ కె ప్రసాదరావు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## గానగంధర్వుడికి ఘన నివాళి

### ప్రియదర్శినిలో ఎస్పీ బాలసుబ్రమణ్యం వర్ధంతి

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
ప్రియదర్శిని మహిళల ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్పీ బాలసుబ్రమణ్యం తృతీయ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కళాశాల విద్యార్థులు సోమవారం దివికేగి 3వ సంవత్సరం అవుతున్న సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు గానగంధర్వుడిని జ్ఞాపకం చేసుకున్నారు. కోట్లాది మందికి ఆత్మానందనాన్ని పెంచిన అమరగాయకుడు ఎపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ... అనేక భాషా నటులకు, హీరోలకు, వేల పాటలు పాడారు. ఆయన గళం నుంచి జాలువారే, ప్రతిస్వరం ఆ దివిలో విరిసే పారిజాతమే అని కళాశాల ఆకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ బి గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొని గాయకునికి నివాళులర్పించారు.

## జిల్లా న్యాయవాదుల దీక్షకు నున్నా సంఘీభావం

**ఖమ్మం, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మంలోని కోర్టువద్ద న్యాయవాదుల నిరసన దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలలో వ్యక్తిగత కక్షలు మంచివి కావని అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడులాంటి ఒక విజన్ ఉన్న నాయకుడిని ఆధారం కేసులో అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అధికార బలంతో కేంద్రంలో బీజేపీ ప్రతిపక్షాలపై దాడులు చేస్తోందని, అదే పద్ధతులను రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా అనుసరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టు వెనకాల బీజేపీ పెద్దల హస్తం ఉందని స్పష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జాతీయ నాయకులు కొల్లి సత్యనారాయణ, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్ తదితరులు ఉన్నారు.

## రామయ్యసేవలో హై కోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్ కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా నగేష్ కుటుంబ సభ్యులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ చేశారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూల వరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



### -పలు మండపాల్లో పూజలు నిర్వహించిన మేయర్ నీరజ

**ఖమ్మం కార్పోరేషన్ ప్రభాతవార్త:**
వినాయక చవితి నవరాత్రుల ఉత్సవంలో భాగంగా సోమవారం పలు మండపాలల్లో వినాయకున్ని దర్శించుకుని అన్నదాన కార్యక్రమములో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మంత్రి పీఎ కిరణ్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదాలు ప్రతి ఒక్కరు పాటించాలని, నిమజ్జనం రోజున జాగ్రత్తలు పాటించాలని కోరారు. 50వ డివిజన్ గజానన గణేష్ ఉత్సవ కమిటీ కూరగాయల మార్కెట్ నందు హోల్ సేల్ కమిషన్ ఏజెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట రామారావు, కార్యదర్శి గోళ్ళ అవినాష్, డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ అన్నదాన కార్యక్రమం, 9వ డివిజన్ రోటరీ నగర్ శ్రీ రాజరాజేశ్వరి గణేష్ ఉత్సవ కమిటీ కుంకుమ పూజ, అన్నదానం, 5వ డివిజన్ బాలాజీ నగర్ మణికంఠ గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం, 4వ డవిన్ శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ అన్నదాన కార్యక్రమం, 39వ డివిజన్ మేదర్ బజార్ శ్రీ శివ గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ, ఫ్రెండ్స్ యూత్, దర్శనం అన్నదాన కార్యక్రమం, 21వ డివిజన్ మాణిక్య నగర్ సాయి గణేష్ ఉత్సవ కమిటీ దర్శన, అన్నదాన కార్యక్రమం, 22వ డివిజన్ పాకబండ బజార్ శ్రీ విఘ్నేశ్వర ఉత్సవ కమి టీ దర్శనం, అన్నదాన కార్యక్రమం, 25వ డివిజన్ రిక్కా బజార్ ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ శేష సాయి గణేషన ఉత్సవ కమిటీ అన్నదానం, 37వ డివిజన్ శ్రీ హను మాన్ గణేషన ఉత్సవ కమిటీ బ్రహ్మణ బజార్ దర్శనం, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.




# మావోల ఆచూకి కోసం ముఖ చిత్రాలతో వాల్ పోస్టర్లు

**- మావోయిస్టుల కట్టడికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నా మణుగూరు సబ్ డివిజన్ పోలీసులు**

*మణుగూరు రూరల్,సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

ఛత్తీస్‌గఢ్ కీకారణ్యము నుండి మావోల కార్యకలాపాలు కొనసాగిస్తూ..అడపాదడపా అడవులను దాటుతూ గ్రామాల్లోకి ప్రవేశించి తమ ఉనికి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలో మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు పర్యావేక్షణలో సిఐ.బాలజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రీనివాస్ తమ సిబ్బందితో కలిసి సోమవారం మణుగూరు మండల



కేంద్రంలోని జనసంచారం అధికంగా ఉండే తహశీల్దార్ కార్యాలయం,తెలంగాణ చౌరస్తా, సురక్షాబస్టాండ్ సెంటర్,అంబేద్కర్ కూడలి తదితర ప్రాంతాల్లో మావోయిస్టులను గుర్తించేలా ముఖ చిత్రాలను,వాల్ పోస్టర్లను అంటించారు. అందులో భాగంగా మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలను మణుగూరు డీఎస్పీ అప్రమత్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు గ్రామాలైన పినపాక మండలం దుగ్గినేపల్లి , కరకగూడెం మండలం అనంతారం గ్రామాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ.బాలాజీ వర ప్రసాద్ మాట్లాడుతూ.. పోస్టర్లలోని మావోయిస్టులు కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వీరి సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.సంఘ విద్రోహ శక్తులకు, మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## మాలమహానాడు మండల అధ్యక్షుడిగా భవానీ శంకర్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*



మణుగూరు మండల మాలమహానాడు అధ్యక్షుడిగా ఎడెల్లి భవానీ శంకర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవానీ శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా అధ్యక్షులు పూల రవీందర్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ మాలమహానాడు సంఘం నిబంధనలకు లోబడి మాలల అభ్యున్నతికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*



మణుగూరు మున్సిపాలిటీలోని పీకే -1 సెంటర్ నందు, మండలంలోని బొంబాయి కాలనీ ఎక్స్‌లెంట్ స్కూల్ ఏరియాలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయకుడి మండపంలో శ్రీవిఘ్నేశ్వరుని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారెడ్డి, బాజీ, బల్లెం సురేష్, హరికృష్ణ, పాతూరి వెంకన్న, హరి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు పాయం ప్రమీల మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*

మణుగూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె శిబిరాన్ని సోమవారం పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సతీమణి, ఎంపీటీసీ సభ్యురాలు పాయం ప్రమీల సందర్శించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**-మణుగూరు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*



పేదోడి కల నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మున్సిపాలిటీ కమలాపురం, అన్నారం గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా హైద్రాబాద్, వరంగల్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్స్, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డ్సు గురించి ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర నిర్వహించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డ్స్ కరపత్రాలను ఆవిష్కరించి అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ సెంటర్లను సందర్శించిన డాక్టర్ శివకుమార్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*



మణుగూరు పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ సబ్ సెంటర్లను సోమవారం మండల వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ సందర్శించి పరిశీలించారు. మండలంలోని అశోక్‌నగర్, సమితిసింగారం, మున్సిపాలిటీలోని బండారుగూడెం సబ్ సెంటర్లు సందర్శించి సిబ్బంది సమయ పాలన పాటించాలని రికార్డులు అప్‌డేట్ చేయాలని, అన్ని వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రవి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 25 :*



మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మణుగూరు కోటకట్ట ప్రాంతంలో శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి వారి అన్నదానం కార్యక్రమానికి సోమవారం డాక్టర్ సీతక్క ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, అరటి పండ్లు అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు ఎస్‌కే ఆరీఫ్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాణి, రేవతమ్మ, నాగమణి, గోపమ్మ, నరేష్, పవన్‌కళ్యాణ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలతో అంగన్‌వాడీల విన్నూత నిరసన

*మణుగూరు రూరల్,సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):*

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ మణుగూరు మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది.తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలంటూ సోమవారం అంగన్‌వాడీలు విన్నూత రీతిలో కళ్ళకు గంతలతో నిరసన తెలియజేశారు. ఎండనక వాననక లెక్క చేయకుండా టెంట్ కింద కూర్చుంటూ అనారోగ్యం పాలు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు గ్రామ పంచాయితీ కార్మికులు తమవంతు సమ్మెకు ఖర్చుల నిమిత్తం రూ.1000 అందజేశారు. కార్మిక నాయకులు రంగా దొడ్డి శంకరయ్య, మణెమ్మ,సదానందం,పిట్టల నాగమణి, శ్యామల,హేమలత, మల్లేశ్వరి,భారతి,విజయ, అరుణ, సావిత్రి, లక్ష్మీ తదితరులు తెలిపారు.

## మల్లెలమడుగు జెడ్‌పీహెచ్‌ఎస్ పిజి హెచ్‌ఎంగా కొండవీటి

*అశ్వాపురం,సెప్టెంబర్25,ప్రభాతవార్త.*

మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రధానోపాధ్యాయునిగా కొండవీటి గోపి వరప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నేటివరకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించిన ప్రేమ్‌సాగర్ ఆయనకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాల సిబ్బందిని పరిచయం చేసుకున్న అనంతరం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు అధ్యాపకులంతా సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న, అశ్వాపురం జెడ్‌పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు శేషు,పాఠశాల సిబ్బంది వీరయ్య, విజయభాస్కర్, వెంకటరెడ్డి, మురళి, రాము,వి జయలక్ష్మి, మంజుల,ప్రేమకుమారి,జయప్రద,శారద,అనురాధ,వేదకుమారి,నాగరాజు, భాస్కర్ పాల్గొన్నారు.

## అవయవాల దానంపై అవగాహనా సదస్సు



**అశ్వాపురం, సెప్టెంబర్25, ప్రభాతవార్త.**

మండల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన అవయవాల దానంపై ప్రజలకు అవగాహన సతస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిదానాల కన్నా అవయవదానం గొప్పదని, మనిషి చనిపోయినా తన అవయవాలను దానం చేయడంద్వారా నలుగురికి ప్రాణంపోయడం ఒక్క మనిషికే సాధ్యమని, ఒక వ్యక్తి మరణించిన గంటల వ్యవధిలోనే అవయవదానం జరిగి తీరాలని, గుండె ఊపిరితిత్తులు 6గంటలలోగా, కాలేయం 12గంటలు, పా ంక్రియాస్ 24గంటలు, కిడ్నీలు 48గంటలలోపు మార్పిడి చేయాలన్నారు. మన రాష్ట్రంలో కిడ్నీ ఫెయిల్యూర్‌తో ప్రతియేటా 5వేలమంది బాధపడుతున్నారని, వీరికి అవయవదానం దొరకక 3వేలమంది మరణిస్తున్నారని తెలిపారు. అవయవదానాల పట్ల ప్రజలు అవగాహన కలిగివుండాలని, ఇప్పటికే కొంతమంది అవయవదానం చేసేందుకు ముందుకు వస్తున్నారని, వారి సంఖ్య పెరగాల్సిన అవసరం వుందన్నారు. అవగాహనా సదస్సులో డాక్టర్ అనీషా, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి



**అశ్వాపురం, సెప్టెంబర్25, ప్రభాతవార్త.**

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతిని సోమవారం మండల బీజేపీ నాయకులు మొండికుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ రాష్ట్రనాయకులు అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ సభ్యులు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి బీజేపీ అనుసరిస్తున్న ఏకాత్మ మానవతా సిద్ధాంతాన్ని సూచించి దేశంకోసం ప్రాణాలర్పించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. నాటి ప్రధాని వాజ్‌పేయి నుండి నేటిప్రధాని నరేంద్రమోడీ వరకు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆయన సూచించిన మార్గంలోనే పయనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, బలబద్ర రామకృష్ణ, సురకంటి గంగారెడ్డి, పసునూరి సురేష్, చల్లంగి రాము, పాటి వెంకటరెడ్డి, కొండాబత్తుల మార్కండేయులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన 200 కుటుంబాలు



**ఇల్లందు, అర్బన్, సెప్టెంబం25, ప్రభాతవార్త:**

మండలంలోని కొమరారం పంచాయతీకి చెందిన 200 కుటుంబాలు ఎమ్మెల్యే హరిప్రియ సమక్షంలో ఆదివారం రాత్రి బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్బంగఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృదిని చూసి వివిధ పార్టీలో ఉన్న వారు బిఆర్ఎస్‌ను బలపర్చాలనే ఉద్దేశ్యంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విదంగ ఇల్లందు ప్రాంతం సైతం వేగంగ అభివృద్ధి దిశలో పయనిస్తుందన్నారు. మునుపెన్నడు లేని విధంగపాలక బిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్ల నిధులు విడుదల చేస్తుందన్నరు. భవిష్యత్తులో మరిన్ని నిధులు అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావలన్నారు. ఇందు కోసం ప్రజలు సహకరించాలన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చెర్మన్ రాజేందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శీలం రమేష్ పార్టీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: జెడ్పీ చైర్మన్ కోరం



**ఇల్లందు, అర్బన్, సెప్టెంబం24, ప్రభాతవార్త:**

గడపగడపకు కాంగ్రెస్ రెండో విడత ప్రచార కార్యాక్రమాన్ని సోమవారం మండలో జిల్లా జెడ్పి చైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ కార్యాక్రమంప్రారంభానికి ముందు కరెంటాఫీసు వద్ద ఉన్న కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్ళి పాలక బిజేపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల పాలనతీరు. వైఫల్యాను వారికి వివరించారు. గడిచిన తొమ్మిదేళ్ళ కాలంలో బిఆర్ఎస్, బిజేపిలు ప్రజలకు చేసిన నష్టం ఏమిటో తెలుపుతు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏలాంటి సంక్షమే పథకాలను అందజేస్తారో తెలిపారు. ఇప్పటి వరకు పేదలకు డబ్బుల్ బెడ్‌రూమ్‌ఇవ్వలేదని, రైతులకు రూణమఫీ చేయలేదన్నారు. కేవలం వారి కుటుంబ సంక్షేమ కోసమే తెలంగాణ రాష్ట్రన్ని సాధించుకున్నట్లు ఆరోపించారు. వీరిదోపిండి నుంచి తెలంగాణను, తెలంగాణ ప్రజలను రక్షించుకునేందుకు ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జా కోరులపై సీబీఐతో విచారణ చేపట్టాలి

### - టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కనుకుంట్ల కుమార్

**కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:**

నియోజకవర్గంలో అధికార పార్టీని ముసుగులో భూ కబ్జాలను అధికార పార్టీ పెంచి పోషిస్తుందని, కొత్తగూడెంలో ఖాళీ జాగా కనపడితే కబ్జా మయమవుతుందని, కొత్తగూడెం పట్టణంలో ఖాళీ భూములపై అధికార పార్టీ కౌన్సిలర్ల కన్ను పడితే ఆ మరుసటి రోజు కంచెలు వెలుస్తున్నాయని టీడీపీ నియోజకవర్గ నేత, బీసీ నేత కనుకుంట్ల కుమార్ ఆరోపించారు. కొత్తగూడెం నడిబొడ్డున భూ కబ్జాలకు గురవుతుంటే కొత్తగూడెంలో రెవెన్యూ సిబ్బంది ఏ విధంగా పనిచేస్తుందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

కబ్జాలు చేస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్ భర్తలను వెంటనే అరెస్టు చేయాలని, కౌన్సిలర్ల పదవులను అనర్హులుగా గుర్తించాలని అన్నారు. పట్టణంలో అధికార పార్టీకి 76 జీవో అక్షయపాత్రల దొరికిందని, దొరికినంత దోచుకో మిగిలించి కబ్జా చేసుకునే విధంగా అధికార పార్టీ ప్రోత్సహిస్తుందని, స్థానికంగా ఉన్న ప్రజా నపతినిధులు కేవలం వేదికల మీద 150, 200 గజాలకు మాత్రమే పట్టాలు పంపిణీ చేస్తున్నారని, 500, వెయ్యి, 2000 ఆపైనబడిన గజాలకు స్థానిన ప్రజాప్రతినిధి ఎందుకు వేదికల మీద ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 500 గజాలు అయితే పది లక్షలు, వెయ్యి గజాలు అయితే రూ.20 లక్షలు, లక్షలాది రూపాయలు పట్టాల కోసం స్తాని ప్రజాప్రతినిధి కొడుకు ద్వారా లక్షలాది రూపాయలు పట్టాల కోసం చేతులు మారుతున్నాయని,

ఇంత కబ్జాల ప్రభావం జరుగుతున్నా ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కబ్జాలపర్వం ఇలానే



కొనసాగితే కొత్తగూడెంలో ప్రభుత్వ ఆస్పత్రి, ఎక్సైజ్ కార్యాలయం, రిజిస్ట్రేషన్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్ కూడా కబ్జా చేస్తారని యద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాపా కృష్ణమోహన్, వాసం రామకృష్ణదొర, లక్ష్మీపతి, కొండ స్వామి, ఎండీ సర్వర్, చారి, అక్బర్‌పాషా, మన్నేపల్లి కోటయ్య, సురేష్, ఎండీ తాజ్, ఆనంద్, ఆండూరు దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.




## మడతకు తగ్గని అదరాభిమానాలు...

### పట్టణంలోని వినాయక మండపాలను దర్శిసస్తున్న మడత



**ఇల్లందు, అర్బన్ సెప్టెంబర్25, ప్రభాతవార్త:**

పట్టణంలో ఎక్కడ చూసిన, విన్న మడత వెంకట్‌గౌడ్ పేరే. పట్టణంలో నెకొల్సిన వినాయక మండపాల వద్ద మడత రాకకోసం ఎదురుచూస్తున్న అభిమాన అనుచరగణమే గడిచిన నాలుగైదు రోజులుగా వినాయక మండల నిర్వాహకుల్లో ఉత్సహం ఉరకలేస్తుంది. గణేష్ ఉత్సవాలతోపాట, దసరా ఉత్సవాలను అత్యంతఘనంగా నిర్వహించే మడత వెంకట్‌గౌడ్ ఇల్లందు ప్రజల్లో చెరగఎని ముద్రవేసుకున్నారు. గత కొన్నేళ్ళుగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తు ఇల్లందుకు ప్రత్యేకగుర్తింపును తీసుకోని వచ్చారు. రాజకీయంలో ఉన్న లేకపోయిన, ప్రజాప్రతినిధిగా ఉన్న లేకపోయిన తనకంటు ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్నారు. ప్రజలుచూపిస్తున్న అభిమాన్నాని మరింతి పెంచుకునేందుకు పట్టణం, మండలంలో నెలకొల్పిన వినాయక విగ్రహలను సందర్శించి వారిని అపాయ్యంగా పలకరిస్తుమందుకుసాగుతున్నడు. మండపాలవద్దకు చేరుకోగానే నిర్వహకులు, అభిమానలు, వందల సంఖ్య అక్కడికి చేసుకోని అయనకు ఘనస్వాగతం పలుకుతున్నారు. పలు మండపాల వద్ద అయనకు మహిళలు పూల వర్షం కురిపిస్తు స్వాగతం పలుకుతున్నారు. మండపాల వద్దకు నిర్వహకులు అయన శాలువాలతో, వేదపండితుల మంత్రలతో ఘనంగా సన్మానించారు. ఇదిఇలా ఉండగ వెంకట్‌గౌడ్ తనదైన శైలితో నిర్వహలకులకు రూ.5నుంచి రూ.10వేల వరకు విరాళాలుఇచ్చారు. ఏదిఏమైన మడత వెంకట్‌గౌడ్ ప్రజాప్రతినిధిగా ఉన్న లేకపోయిన ఇల్లందు ప్రజల్లో తనకున్న అదరాభిమానలు తగ్గలేదనటాని వారుచూపిస్తున్న అభిమానం, స్వాగత విధానం చెబుతుంది.

## సివిల్ జడ్జిగా ఎంపికైన హరికను సన్మానించిన జీఎం



**ఇల్లందు, అర్బన్, సెప్టెంబం25, ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలోని గెస్ట్‌హౌజ్‌లో వంట మనిషిగా పనిచేస్తున్న ఇట్టురి లక్ష్మయ కూతురు హరిక ఇటీవల విడుదలైన సివిల్ జడ్జి పరీక్ష ఫలితాల్లోఎంపికై హన్మకొండ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు చెప్పటింది. ఈ సందర్భంగ సింగరేణి ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సోమవారంఅయన కార్యాలయంలో శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ, సింగరేణి ఏరియాకు చెందిన, మా సంస్థలోపనిచేస్తున్న కార్మికుడి కుమార్తే అత్యునతమైన ఈ పదవిని దక్కించుకోటం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ సందర్భంగ హరికకు, అమె తల్లిదంద్రులకుఅభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

**మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్25, ప్రభాతవార్త**

అన్నదానం మహాదానం అని మానుకోట బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ లూనావత్ అశోక్‌నాయక్ అన్నారు. సోమవారం గడ్డిగూడెం తండాలో అన్నదాన క్యాక్రమాన్ని ప్రారంభించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్నారు.

## తుమ్మల, భట్టిలను కలిసిన సున్నం నాగమణి

దమ్మపేట, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కలను టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఖమ్మం డిసిసిబి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సున్నం నాగమణి ఖమ్మం జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సౌజన్య, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మట్టా రాగమయి తదితరులతో కలిసి తుమ్మల, భట్టిలను కలుసుకొని శాలువాలతో సత్కరించారు.








## కంపోస్ట్ షెడ్డు వద్ద ఎరువు తయారీ ప్రక్రియ పరిశీలన



కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో సోమవారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపోస్ట్ షెడ్డు వద్ద ఎరువు తయారు చేసే ప్రక్రియను పరిశీలించారు. అనంతరం మేరా మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నుండి మట్టిని సేకరించారు. బొడ్రాయి సెంటర్‌లో గణేష్ మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, ప్రజలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి...



కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులు గత 15 రోజులుగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరంను సోమవారం సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల డిమాండ్ల అమలుకు ప్రభుత్వం చర్చలు జరపాలని లేని యెడల ఆందోళనను మరింత ఉదృతం చేస్తామని అందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని స్పష్టం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. నెలకు రూ. 26వేలు వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్ సదుపాయాలను కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గొప్పలు చెబుతున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలు ఇతర కార్యకలాపాల నిర్వహణ అంగన్వాడీలే విజయవంతం చేస్తున్నారని చాకిరీ ఎక్కువ వేతనం తక్కువగా వెట్టి చేయించుకుంటున్నారని, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కారణంగా ఈనాడు అంగన్వాడీల సమ్మెలోకి దిగారని సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం పాల్పడిందని చైతన్యవంతమైన అంగన్వాడీ కార్యకర్తలు న్యాయమైన సమస్యల సాధనకు నికరంగా నిలబడ్డారని అన్నారు. సమస్యలు సాధించే వరకు సమ్మెను కొనసాగిస్తామని సమస్యల సాధనకు ఆందోళన ఉధృతం చేయాలని, అందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ ప్రాంత గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఏ.నాగమణి, డి.పాపారాణి, మరియమ్మ, శ్రీలక్ష్మీ, మోహిబాబీ, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకు ఆశాల సమ్మె



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ మండల కేంద్రంలో ఆశావర్కర్లు సోమవారం సమ్మెప్రార ంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రతకల్పించి, ప్రమాదబీమా కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటుప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించినతమను ప్రభుత్వం గుర్తించాలన్నారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేదే లేదని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో విజయలక్ష్మి, సుభద్ర, స్వరూప, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలవద్ద అన్నదానాలు



అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండలంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్దసోమవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని చిరునగర్, రాజాపురం లోని మేదర బజార్‌లో జరిగిన అన్నదానాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## ప్లాస్టిక్ నిర్మూలన నియంత్రణపై విద్యార్థులకు అవగాహన



కామేపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలన నియంత్రణపై కామేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, సర్పంచ్ అజ్మీర అర్జున్, ఉప సర్పంచ్ రాయల లక్ష్మణరావు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కామేపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్, కార్యదర్శి మోహన్, ప్రధానోపాధ్యాయులు, విద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా తొలుత సంపూర్ణ స్వచ్ఛత కోసం ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు.

## మూఢనమ్మకాలను తొలగించడమే లక్ష్యం



దమ్మపేటరూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: లౌకికమత రాజ్యంలో జీవిస్తున్న ప్రతి ఒక్కరూ ఎవరికి నచ్చిన మతాలను స్వీకరించే అవకాశం ఉంది. కానీ మతాలపేరుతో, కులాలా పురుతో విధ్వంసాలు సృష్టించకుండా సర్వమత సమ్మేళనమని చెప్పున్నదే హింధూత్వం. దీనిలో భాగంగానే మూఢనమ్మకాలు, జంతుబలులు వంటివి నిర్మూలించాలని ప్రజలకు అనేక ప్రచారాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు రామదండు టీమ్ సభ్యులు. ఆదివారం రాత్రి స్థానిక పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న రామాలయం వద్ద హనుమాన్ చాలీసా పఠనం గావించారు. రామదండు వ్యవస్థాపక అధ్యక్షులు కాసారపు వెంకటరమణ, శ్రీశ్రీ అన్నపూర్ణానంధస్వామీజీ మాట్లాడుతూ భక్తులు ఎవరైనా సరే మొక్కుబడులు మొక్కినప్పుడు జంతుబలిని నిషిదించాలన్నారు. ఏ దేవతలు, దేవుళ్ళు జంతువులను బలి కావాలని కోరడంలేదని శాస్త్రాలు వివరిస్తున్నాయని, మూఢనమ్మకాలపై ప్రజలు అప్రమత్తతో ఉండాలని సూచించారు. భక్తుల కోర్కెలు తీర్చుకోవడానికి మొక్కులు మొక్కాల్సి వస్తే అవి చాలీసా చేపిస్తామనో, లేదా అన్నదానం చేపిస్తామనో, లేదా ఆలయానికి ఏదైనా వితరణ చేస్తా మనో, లేదా పేదలకు విద్యాధానం వంటివి ఏదైనా మొక్కుకోవచ్చు నన్నారు. సాధ్యమైనంతగా జంతువులను బలి ఇవ్వడం వంటి దురాచారాలను రూపుమాపాలని, జంతువుల మనుగడ లేక పోతే సర్వ సృష్టి లేదనే విషయం ప్రతి ఒక్కరూ గమనించుకోవాలన్నారు. శ్రీరామా..జైరామా..జై హనుమా..శ్రీ హనుమా.. అంటూ లోకకళ్యాణార్ధం నగర సంకీర్తన చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర రామదండు అధ్యక్షులు గిద్దా కొండయ్య, రాష్ట్ర రామదండు మహిళా అధ్యక్షురాలు కొండపల్లి నాగవర్ధనమ్మ, భక్త బృందం సభ్యులు లక్ష్మీ, శకుంతల, చంద్ర, దేవి, ప్రసన్న, శ్రావణి, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: ఆశా కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించి కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు డిమాండ్ల సాధనకై స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తల సమ్మె శిబిరం వద్ద ఆయన మాట్లాడారు. గ్రామాల్లో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఆశాలు వైద్య సేవలు అందిస్తున్నారని కరోనా సమయంలో వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. కాని ఆశాలకు ప్రభుత్వం వేతనం నిర్ణయించక పోవడం అన్యాయమన్నారు. గతంలో పోలిస్తే ఆశాలపై పనిభారం మరింతగా పెరిగిందని కావున పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు భారతి, సమత, నాగమణి, తిరుపతమ్మ, విష్ణుకుమారి, చిలకమ్మ, వెంకాయమ్మ, సిపిఎం నాయకులు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పెదవాగు ప్రాజెక్టు గేటు ఎత్తివేత

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని గుమ్మడవల్లి వద్ద గల పెదవాగు ప్రాజెక్టు యొక్క గేటును అధికారులు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. గత నాలుగు రోజులుగా ఎగువ ప్రాంతంలో చెదురు మదురు వర్షాలు పడుతున్న క్రమంలో పెదవాగు ప్రాజెక్టుకు 1మీటర్ మేర ఎత్తులో నీరు చేరుకోవడంతో సోమవారం తెల్లవారుజామున గేట్ నెంబర్2ను ఎత్తి దాదాపు 2749 క్యూసెక్కుల నీటిని ఇరిగేషన్ అధికారులు దిగువకు విడుదల చేశారు.

# వ్యక్తిగత క్రమశిక్షణతోనే భవిష్యత్ జీవితం





***కారేపల్లి, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) :*** సమాజంలో మనిషి ఉన్నత స్థానం పొందాలంటే వ్యక్తిగత క్రమశిక్షణతోనే సాధ్యపడుతుందని మండల తహశీల్దార్ సురేష్‌కుమార్, కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కారేపల్లిలో గల మైనార్టీ స్కూల్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లాల తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ప్రిన్సిపల్స్ ఎం శైలజ, జ్యోతిలు ప్రజ్వలన చేయగా జాతీయ జెండాను వైరా గర్ల్స్ 1 ప్రిన్సిపల్, సొసైటీ జెండాను విజిలెన్స్ ఆఫీసర్ జమీల్‌పాషా, స్పోర్ట్స్ మీట్స్‌లో 6పాఠశాలల నుండి 450మంది పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సురేష్‌కుమార్ మాట్లాడుతూ.... ప్రస్తుతం విద్యార్థులు సెల్ ఫోన్ వాతావరణం, కాలుష్యంలో పయనిస్తూ మానసిక ఒత్తిడికి గురౌతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆటలు మానసిక ప్రశాంతతను సమకూరుస్తాయన్నారు. ఏ వృత్తిలో ఉన్న కష్టపడితేనే ఫలితం లభిస్తుందని గుర్తుంచుకోవాలన్నారు. అనేక మంది ఇతరులు ఏదైనా వృత్తిలో పనిచేస్తుంటే బాగుంటుందని భావిస్తారు. కానీ అది కూడా సాఫీగా ఉండదనేది గ్రహించలేకపోతున్నారన్నారు. స్వీయ క్రమశిక్షణ 20సంవత్సరాల పాటు నియంత్రణతో కొనసాగిస్తే ఏలాంటి సమస్యలైనా అధిగమిస్తూ జీవితాలంం సుఖమయమైన భవిష్యత్తును పొందవచ్చునన్నారు. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగుణంగా విద్యార్థులు నడుచుకుంటే వారి భవిష్యత్తు బంగారు బాటలాగా మారుతుందని సూచించారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా కొనసాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కారేపల్లి సీఐ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే క్రమంలో క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రధానంగా ఫిజికల్ ఫిట్‌నెస్ కేవలం క్రీడల ద్వారానే సమకూరుతుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. నేడు గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు ప్రధానంగా ఆపదలో ఉన్నప్పుడు 108,100ల నెంబర్లకు డయల్ చేస్తే స్వల్ప వ్యవధిలోనే అక్కడకు పోలీసులు వస్తారన్నారు. ఆపద వచ్చినప్పుడేఏలాంటి ఒత్తిడిలకు గురి కాకుండా పాజిటివ్ మెదడ్‌లో ఆలోచించి సమీపంలోని ఎస్ఐ, సీఐల నెంబర్లకు ఫోన్ చేస్తే మీకు తక్షణ సహాయం అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థులు క్రీడల్లో మంచిగా రానిస్తూ దేశ ప్రతిష్టతను కాపాడాలని అభిప్రాయపడ్డారు. అనంతరం వాలీబాల్, హ్యాండ్ బాల్ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు సీతారాములు, జమీల్ పాషా, వైరా గర్ల్స్ స్కూల్, కాలేజీ ప్రిన్సిపల్ శైలజ, ఖమ్మం గర్ల్స్, కాలేజీ ప్రిన్సిపల్స్ స్వాతి, అభిదానల్మా, ఖమ్మం గర్ల్స్ 2 స్కూల్, కాలేజీ ప్రిన్సిపల్ సీతామహాలక్ష్మీ, బూర్గంపాడ్ స్కూల్, కాలేజీప్రిన్సిపాల్స్ గీత, హిమబిందు, కొత్తగూడెం స్కూల్, కాలేజీ ప్రిన్సిపల్స్ నమిబి బి పాషా తదితరులు పాల్గొన్నారు.

# చరణ్‌పై చర్ల పోలీస్‌ల అక్రమ కేసు




***కారేపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) :*** మావోయిస్టు పేరుతో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండ చరణ్‌ను చర్ల పోలీసులు జైలుకు పంపడానికి నిరసిస్తూ సోమవారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెర్చల రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... గొత్తికోయల సమస్యలపై 25న పోడు పట్టాలు గుత్తికోయల సమస్యలపై సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తలపెట్టిన భద్రాచలంలో ప్రదర్శనని ఐటీడీఏ ఎదుట జరగనున్న కార్యక్రమానికి ప్రచార నిమిత్తం చర్ల మండలంలోని బూరుగుపాడు వలస ఆదివాసీ గ్రామానికి వెళ్ళగా పోలీసులు అరెస్టు చేసి మావోయిస్టుగా ముద్ర వేసి అక్రమంగా ఖమ్మం జైలుకు పంపించడం దుర్మార్గమన్నారు. ఇట్టి చర్యలను సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ను చర్ల మండలం పోలీసులు అరెస్ట్ చేసి, కావాలని బాంబులు, ఏదో వస్తువులు పోలీస్ లే తెచ్చి పెట్టి మావోయిస్టు అని అబద్దపు కేసు నమోదు చేసి జైల్‌కు పంపించాలని ఆరోపించారు. పోలీసుల అక్రమ కేసులను, అరెస్ట్‌ను సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌ని మావోయిస్ట్ అని ఊపా చట్టం కింద, 120బి కింద కేసు మోపడం భద్రాద్రి పోలీస్‌ల అక్రమ వ్యవహారాలకు నిదర్శనం. డివిజన్ కార్యదర్శినీ ఇలా చేస్తే ఇక సామాన్యులపై మోపి కేసులు ఎంత బోగస్ వో అర్థం అవుతుందన్నారు. చరణ్ ఇటీవల వరద బాధితుల సమస్యలపై చర్ల మండలం సమస్యలపై ఇసుక మాఫియాపై పోరాటాలు జరిపినట్లు తెలిపారు. పోలీసులు ఆ కక్షతోనే ఈ అక్రమ కేసు నమోదు చేశారని, బనాయించిన కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆవుల అశోక్, యూసఫ్, మంగతాయి, అర్జున్‌రావు, ఎన్వి రాకేష్, వడ్డే వెంకటేశ్వర్లు, గుగులోతు తేజ్యా, కొల్లేటి నాగేశ్వరరావు, నక్రు కొయ్యల శ్రీను, రావుల నాగేశ్వరరావు, వీరన్న తాటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల డిమాండ్లను పరిష్కరించాలి

***బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*** ఈ పంచాయతీ ఆపరేటర్లుగా పనిచేసున్న తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ పంచాయతీ ఆపరేటర్లు జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సర్పంచుల సంఘం మండల అధ్యక్షురాలు సిరిపురపు స్వప్న, ఎంపీడీఓ వివేక్ రామ్, ఎంపీఓ సునీల్ శర్మలకు సోమవారం సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మహిళలకు ప్రసూతిలో కూడినటువంటి సెలవులు మంజూరు చేయాలని, ఉద్యోగులకు ఆరోగ్య భీమా, ఆరోగ్య భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని వసతులను తమకు అందించాలని లాంటి పలు సమస్యలతో కూడిన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసు అందించామని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# బూర్గంపహాడ్‌లో ఘనంగా గణనాధునికి పూజలు



***బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*** బూర్గంపహాడ్ లోని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సల్మాన్, కొమ్ము ప్రదీప్‌ల ఆధ్వర్యంలో హోరెత్తిన జనం మధ్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు స్వప్న, అడ్వకేట్ భజన సతీష్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు సారధి, కన్నెపల్లి సాగర్, సల్మాన్, ప్రశాంత్, మహేష్, కాశి, నరసింహ, పవన్, బన్ను, సందీప్‌కుమార్ అయినాల, సత్తిపండు, అశోక్, సతీష్, ప్రకాష్, నాగరాజు, సాయి, భరత్, హరీష్, అనిల్, పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నేతలు



***కారేపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) :*** సింగరేణి మండలం చీమలపాడు గ్రామానికి చెందిన కల్లోజు రాములు దశదినకర్మకు సోమవారం మండలం టీఆర్ఎస్ నేతలు హాజరై చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం ద్వారా కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శంకుతల, స్థానిక సర్పంచ్ మాలోత్ కిషోర్, జిల్లా దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, సర్పంచ్ బానోత్ శంకర్, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, రమేష్, యువజన నాయకులు భూక్యా రాంకిషోర్ నాయక్, బానోత్ కోటి, గుగులోత్ హారు, నాయకులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్స్ సమ్మె ప్రారంభం




***కారేపల్లి, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) :*** ఆశాల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసిన పట్టించుకోకపోవడంతో ఆశా వర్కర్లు సోమవారం నుండి సమ్మెను ప్రారంభించినట్లు సీఐటీయు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర పేర్కొన్నారు. కారేపల్లి పిహెచ్‌సి పరిధిలోని సమ్మె శిబిరాన్ని కె నరేంద్ర ప్రారంభించి మాట్లాడుతూ.... ఆశాలకు ఫిక్స్ వేతనం రూ. 18వేలు ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని, 32రకాల ఫైళ్ళను ప్రభుత్వం ప్రింట్ చేసి ఇవ్వాలన్నారు. పని భారంన తగ్గించాలని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పీఆర్సీ ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిర్ణయించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్లతో సమ్మె జరుగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మె శిబిరంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాంకుడోత్ కమల, జంగా కళ్యాణి కుమారి, సరస్వతి దేవ కరుణ, ఈశాల ఈశ్వరి, కృపమ్మ, దేవి పద్మ, అంజమ్మ, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బి నెగిటివ్ బ్లడ్ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన మహేష్

***బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*** చర్ల మండలం జిపి పల్లి గ్రామానికి చెందిన కే.నాగేశ్వరరావు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ రక్త కణాల సంఖ్య 33 వేలకు పడిపోయి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు ఎమర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూచించారు. నాగేశ్వరరావు యొక్క బ్లడ్ గ్రూప్ అరుదైన బి నెగిటివ్ కావడంతో బ్లడ్ దొరకక ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్‌కి రావడంతో వెంటనే స్పందించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు మహేష్ అరుదైన బి నెగిటివ్ బ్లడ్‌ను స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించి పేషెంట్‌ను ఆదుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్ట్ నిర్వాహకులు, బంధువులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంగన్‌వాడీ సెంటర్‌కు చేయూత



తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

తల్లాడ 5 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలోని లబ్దిదారులు, తల్లులు కేంద్రానినికి అవసరమైన ఫ్యాన్లు, పిల్లల కుర్చీలు, చాపలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కల్లూరు ప్రాజెక్టు సిడిపిఓ కృష్ణకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ స్కూల్‌కు తల్లుల సహకారం చాలా గొప్పదని, స్కూల్‌కు వచ్చే తల్లులు, పిల్లలకి పౌష్టికాహారం, పిల్లల బరువు, బరువు తక్కువ పిల్లలు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలు మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రోజా, అంగన్‌వాడీ టీచర్ శైలజ, హెల్పర్ ఉష, తల్లులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సిపిఎం నాయకులు బండి మృతిపట్ల సంతాపం

తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని నరసరావుపేట గ్రామానికి చెందిన మాజీ సిపిఎం నాయకులు, ప్రధాన కార్యకర్త బండి నాగేశ్వరరావు సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు బొంతు రాంబాబు, అయినాల రామలింగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి, గోపాలపేట సర్పంచ్ మోహన్‌రావు, శనక్కాయల నరసారావు, శనక్కాయల మోహన్‌రావు, శనక్కాయల సీతారామయ్యయ్య, శ్రీలంక వెంకయ్య, నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ రాఘవ, నాగేశ్వరరావు, గువ్వల వెంకటేశ్వరరావు, నరసారావు తదితరులు బండి నాగేశ్వరరావు పార్థీవదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఫొటోగ్రాఫర్లు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

### - ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్లు ఆవిష్కరణలో ఎస్సై



తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఫొటోగ్రాఫర్లు మారుతున్న కాలానుకనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తల్లాడ ఎస్సై పి. సురేష్ అన్నారు. హైదరాబాద్, ఎల్‌బి నగర్ కెబిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు తల్లాడ మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పోస్టర్లను సోమవారం తల్లాడ ఎస్సై పి. సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్స్ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫొటో ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ (చెర్రి), ప్రధాన కార్యదర్శి శీలం కరుణాకర్‌రెడ్డి, ఎస్‌కె. ఆసిఫ్, కాసర్ల నరేష్, ఇతర ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

కురవి, సెప్టెంబర్25, ప్రభాతవార్త

గత 15రోజులుగా అంగన్వాడీలు తమ సమస్యల సాధనకై సమ్మె చేస్తున్నారని వెంటనే వారిని చర్చలకు పిలిపించి సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సుప్రింకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు ఉద్యోగభద్రతతో పాటు కనీస వేతనాన్ని అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు పనిబారం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, అంగన్వాడీలు సరోజ, తార, జ్యోతి, భద్రమ్మ, కవిత, సంధ్యకుమారి, నిర్మల, రూప, సుగుణ, లక్ష్మీ, భారతి, సుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ టెక్నికల్ సిబ్బందికి పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలి



పెనుబల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పంచాయితీ రాజ్ టెక్నికల్ సిబ్బందికి పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లను టిఎస్‌జెటిఎస్ జిల్లా అధ్యక్షులు, జేపిసి చైర్మన్ అఫ్జల్ హాసన్ ఆధ్వర్యంలో సోమవారం పంచాయితీ రాజ్, టెక్నికల్ సిబ్బంది కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు వినతిపత్రాలు సమర్పించామని, ఒక వారం రోజుల్లో సమస్యను పరిష్కరించాలని, లేని యెడల జేఏసి ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ పంచాయితీ టెక్నికల్ వింగ్ బాధ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన బాలభారతి విద్యార్థులు



తల్లాడ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

హైద్రాబాద్‌లో ఆదివారం జరిగిన సుమన్ చోంటో ఖాన్ నేషనల్ కరాటే పోటీల్లో తల్లాడకు చెందిన బాలభారతి విద్యాలయం విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో విజయాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ బాలికల విభాగంలో కటికి నిఖిత గోల్డ్ మెడల్, బ్రౌన్ బెల్ట్ బాలికల విభాగంలో శనక్కాయల అక్షిత సిల్వర్ మెడల్, బ్రౌన్ బెల్ట్ బాలుర విభాగంలో కటికి సిద్ధార్థ్ సిల్వర్ మెడల్ సాధించారు. నాన్ బ్రౌన్ బాలుర విభాగంలో మర్రి మను గోల్డ్ మెడల్, నాన్ బ్రౌన్ బెల్ట్ బాలుర విభాగంలో ధనుష్, గాదె ఉదయ కిరణ్ బ్రౌంజ్ మెడల్ సాధించారు. వైట్ బెల్ట్ బాలుర విభాగంలో బండ్ల సాత్విక్ బ్రౌంజ్ మెడల్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ఎన్. దామోదర ప్రసాద్, కెఎస్ఎం విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపల్ తాళ్ళూరి రామారావు, కరాటే కోచ్ ఎం. బాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## పెనుబల్లి తూర్పు బజారులో మహా అన్నదానం

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెనుబల్లి తూర్పు బజారులో గణేష్ నవరాత్రులలో భాగంగా ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటీ మండపం వద్ద సోమవారం మాజీ ఎంపిటిసీ గోదా శారద, చెన్నారావు దంపతులు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గోద శ్రీనివాసరావు, వరలక్ష్మీ దంపతులు ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో సుమారు 500 మంది భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

మరిపెడ, సెప్టెంబర్25, ప్రభాతవార్త

అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిద్దివినాయక నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదానం చేయడం వలన ప్రజల్లో ఆధ్యాత్మికత పెరుగుతుందన్నారు. అన్నదాన కార్యక్రమాలు హైందవ సంస్కృతిలో ఒక భాగమే అన్నారు. వినాయకున్ని పూజిస్తే ప్రకృతిని గౌరవించినట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో జాప్యం వహిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేపట్టారని సిఐటియా జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం విఎం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కల్లూరు రీజన్ పరిధిలోని అంగన్‌వాడీల జనరల్ బాడీ సమావేశం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చెలమాల విఠల్‌రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది పెనుబల్లి మండలంలోని 42 గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సీఐటియులో చేరగా, జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణు, కళ్యాణ వెంకటేశ్వరరావులు వీరికి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వి ఫలమైందన్నారు. సమస్యల పరిష్కారంకోసమే నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అంగన్‌వాడీల ఉద్యోగ భద్రత కల్పించడంపై కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అంగన్‌వాడీలు ఉద్యమించారని అన్నారు. కేంద్రం ఇచ్చిన రూ. 1500 కూడా అంగన్‌వాడీలకు ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. ఇతర రాష్ట్రాలలో అంగన్‌వాడీలకు కల్పిస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఇకనైనా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని పరిష్కరించేంత వరకు పోరాడుతామని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు జాజిరి శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు సర్వేశ్వరరావు, అంగన్‌వాడీ సంఘం జిల్లా నాయకులు కోటేశ్వరి, కాంగ్రెస్ నాయకులు వడ్లమూడి కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుడిని దర్శించుకున్న మట్టా రాగమయి



కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో యదవ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సోమవారం సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెవిఆర్. కొండపల్లి రాధాకృష్ణ, కీసర మధుసూదన్‌రెడ్డి, పరిమి భరత్, ఉస్మాన్, తురాబ్ అలీ, దారా రంగా, యనుమలు రాము యాదవ్, కృష్ణ, పంతులు, బాజి, జే.గోపాలరావు, చిన్నా రామ్, బదుగు వెంకటేశ్వరరావు, సూరపరెడ్డి నారాయణరెడ్డి, పగడాల రామకృష్ణ, మెంతుల అనిల్, గుమ్మా సతీష్, పగడాల నరేష్, కొండపల్లి మురళి, యతీష్, సన్నీ, ఉపేంద్ర, సుబ్బారావు, వంశీ, గుమ్మా కృష్ణ, ఉగ్గం రామకృష్ణ, గుమ్మా రాగయ్య, ఆవుల అప్పయ్య, వేణు, యుగంధర్, కీసర జీవన్, ఉనిత్ పాషా, విజయ్, మారేశ్, నీలపాల గోపాల్, బదుగు రాకేష్, సాయి, యాదవ్ యూత్, భగత్ సింగ్ యూత్, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జియో ఫైబర్ ఇంటర్నెట్ ప్రారంభం

కల్లూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



కల్లూరు పట్టణంలో సోమవారం జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా జియో ఫైబర్ ఇంటర్నెట్ సెంటర్ నయన్ ఎన్‌పిలో గల మీ సేవా ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 650 టీవీ ఛానెల్స్ ముఖ్యంగా సామాన్యునికి కూడా మంచి అవకాశం దీని వలన ఉంటుందని, ఇందులో ల్యాండ్ లైన్ కనెక్టివిటీ యాడ్, రైడ్ సెటప్ బాక్స్ పడుతుందని, లబ్దిదారులకు అందజేయబడుతుందని నిర్వాహకులు శిరీష, వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. నూతన కనెక్షన్ కావాలనుకునేవారు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జియో సెంట్రల్ డిప్యూటి మేనేజర్ శ్రీపతి శ్రీనివాసరావు, శ్రీహరి, అసిస్టెంట్ మేనేజర్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఉన్నతంగా నిర్ధేశించుకోవాలి



*ముదిగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :*
మండలంలోని మేడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్నటువంటి మండల ఖమ్మం రూరల్ జోన్ స్దాయి ముగింపు క్రీడా కార్యక్రమంలో ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి మాట్లాడుతూ.... విద్యార్ధులకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని భవిష్యత్తులో ఉన్నత స్దానానికి ఎదగాలంటే చదువు, ఆటలు ఎంత ముఖ్యమో... క్రమ శిక్షణ కూడా అంతే ముఖ్యమని అన్నారు. విద్యార్ది దశ నుండే విద్యార్ధులు తమ లక్ష్యాన్ని నిర్ధేశించుకుని లక్ష్య సాధన కోసం కష్టపడాలని విద్యార్ధులనుద్ధేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బెల్లం ఉమా, ముదిగొండ ఎస్సై నరేష్, ఎంపీడీవో అశోక్, ఎంపీవో సూర్యనారాయణ, ఎంఈవో బానాల రామాచారి, సర్పంచ్ సామినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ్డవిజయ విఘ్నేశ్వరునికి దీపారాధన



*మణుగూరు, ప్రభాతవార్త, 25 :*
మణుగూరు పట్టణం బాలాజీ నగర్‌లో సోమవారం ఏకాదశి సందర్భంగా శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామి మండపం వద్ద భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలు సందర్శించిన కోనేరు



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*
పట్టణంలోని గాజుల రామ బస్తి, కూలీలైన్‌లో పలుగణేష్ మండపాలను బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ సోమవారం సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట కౌన్సిలర్ యూసప్, రాజు, రాంబాబు, జోగు రమాదేవి, నాయకులు, ఉన్నారు.

## గణేష్ మండపం వద్ద నాట్య ప్రదర్శనలు

*పాల్వంచ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



పట్టణంలోని శాస్త్రిరోడ్డులో ఛాంబర్‌ఆఫ్ కామర్సు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్‌మండపం వద్ద సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. జైసంతోషిమాత నాట్యనిలయం రామలక్ష్మి శిష్యబృందం చిన్నారులచే రాష్ట్ర స్థాయిలో అవార్డులు తీసుకున్న చిన్నారులచే నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారులకు చాంబర్ ఆఫ్ కామర్సు తరుపున కన్వీనర్ చలవాది ప్రకాశ్ క్యాష్ అవార్డు ప్రకటించారు. సభ్యులు ఉప్పుశెట్టి రాకేష్, డాక్టర్ స్వాతి, చలవాది ప్రకాశ్, ఆర్యవైశనయ మహాసభ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజా లక్ష్మి చిన్నారులకు బహు మతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపాక పద్మజ, ఇందిర, సతీష్, శ్రీనివాస్ భాను, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురంలో శ్రీమంతాల వేడుక



*ముదిగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :*
మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలో స్దానిక అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు శోభారాణి, షన్ను పోషణ్‌అభియాన్ ప్రాజెక్టులో భాగంగా వేడుకల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జడ్పీటీసీ పసుపులేటి దుర్గ, ఎంపీటీసీ కిరణ్, మాధవి, సర్పంచ్ కన్నయ్య, సీడీపీవో కమలప్రియ, సూపర్‌వైజర్ సావిత్రిలు హాజరైనారు. ఈ సందర్భంగా గర్బిణీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... మహిళలు, శిశువులు సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్బిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఓబీనబోయిన రాంబాబు, వార్డు మెంబర్లు సయ్యద్ రఫీ, గడ్డం వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు శోభారాణి, షన్ను, చిరుమర్రి సెక్టార్ అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాణాపురంలో అన్నదానం



*ముదిగొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :*
మండలంలోని బాణాపురం గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి సిద్ది వినాయక నవరాత్రి ఉత్స వాలలో భాగంగా పెద్ద బావి బజారున నవకల ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం సోమవారం నిర్వహించారు. ఈ అన్నదానంకు ముఖ్య అతిథిగా ఆర్ఎంపి డబ్లున్యుఎ జిల్లా కన్వీనర్ తుమాటి కొండారెడ్డి, శైలజ దంపతులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు, పిల్లలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేకశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల లక్ష్మారామారెడ్డి, తుపాకుల రామారావు, తొటదాసు, బండ్ల నరేష్, తుఫాకుల ఉపేందర్, సతీష్, కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ధీన్‌దయాళ్ ఆశయాల సాధన కోసం కృషి చేయండి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*
పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ పిలుపు నిచ్చారు. జన్‌సంఘ్ వ్యవస్దాపకులు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మండల మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.




## ధీన్‌దయాళ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*
ప్రతి ఒక్కరు పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్ పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పూర్వ జన్‌సంఘ్ వ్యవస్దాపకులు, భారతీయ జనతా పార్టీ సిద్దాంతకర్త పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ ధీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటంకు పలువురు బిజేపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాళంగి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ప్రారంభించిన ఉన్నం



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*
్డవినాయక చవితి నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామంలోని 12వ వార్డు నందు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-3 శీల ం వెంకటలక్ష్మీ, స్దానిక ఎస్సై బి.సతీష్, గ్రామ పెద్దలు శీలం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు బిజేపి నేతల వినతి



*నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:*
అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూర్ చేయాలని, గృహలక్ష్మీ పథకంను వర్తింప చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ శ్వేతకు మండల బిజేపి నాయకుల బృందం వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కాళంగి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**
దరఖాస్తు దారుల సమస్యలను సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా అధికారులను సోమవారం ఆదేశించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తును స్వీకరించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం కాచీరాజుగూడెంకు చెందిన ఎస్కె నవాబ్ ఖమ్మం కొరవి రోడ్ మీద పోయో నీళ్ళను డ్రైనేజిగా మలచి మా ఇంటి ముందుక వచ్చే విధంగా మలిచారని, దానివల్ల మా ఇంటి ముందు నిరు నిలిచి ఉండడం వల్ల ఇబ్బందులకు గురౌతున్నామని, అట్టి డ్రైనేజిని మరొవైపు మళ్ళీంచగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారికి ఆదేశించారు. కామేపల్లి మండలం జోగ్గూడెంకు చెందిన జర్పుల కాంతి తనకు 2022 సంవత్సరం నుండి వృద్దాప్య పించను



పొందగుచున్నానని, కానీ ప్రస్తుతం అట్టి ఫించను అకౌంట్‌ను హోల్డ్‌లో పెట్టడం జరిగిందని, అట్టి సమస్యను పరిష్కరించి తనకు ఫించను అందేలా చూడగలరని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం డిస్ట్రిక్ లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు ఆదేశించారు. ముదిగొండ మండలం యడవల్లి గ్రామంకు చెందిన చెరుకుపల్లి రామారావు తన కుమార్తె చెరుకుపల్లి నిహారిక 13సంవత్సరాల వయస్సు కలిగినదని, పుట్టకతో మాటలు రావని, వికలాంగుల కోటాలో ఫించను ఇప్పించాలరని సమర్పించిన ధరఖాస్తును ఆన్‌లైన్ చేయించి తగు చర్య నిమిత్తం ముదిగొండ ఎంపీడీవోకు ఆదేశించారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంకు చెందిన లింగం నాగరాజు తాను వికలాంగుడనని, 2018సంవత్సరంలో సదరం సర్టిఫికెట్ పొందియున్నానని, తనకు వికలాంగుల ఫించను మంజూరు చేయాలని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎంపీడీవో తల్లాడను ఆదేశించారు. మధిర మండలం కృష్ణాపురం గ్రామంకు చెందిన ఎన్ భారత తనకు ఖాళీస్దలం కలదని అట్టి స్దలంలో ఇంటిని నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం క్రింద దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తనకు గృహాలక్ష్మి పథకం మంజూరు చేయాలని సమర్పించిన ధరఖాస్తును తగు చర్య నిమిత్తం ఎంపీడీవో మధిరను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి మధుసూదన నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు తదితరులు గ్రీవెన్స్ డేలో పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం, సెప్టెంబర్ 25 – ప్రభాతవార్త:**
కలెక్టరేట్‌లో సోమవారం గ్రీవెన్స్‌డేను నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. అధికారులు ప్రతీ ధరఖాస్తును పరిశీలించి వాటిని పరిష్కరించాలని చెప్పారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. గ్రీవెన్స్ డేకు అధికారులు పూర్తి నివేదికలతో హాజరుకావాలని చెప్పారు. ప్రతీ ధరఖాస్తు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అనర్హులకు దళితబంధు

### జాబితా విడుదల చేయాలని రాస్తారోకో

**రఘునాథపాలెం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :**



దళిత బంధు లబ్ధిదారుల జాబితా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రఘునాథపాలెం మండలం పరిధిలోని రేగులచెలక గ్రామస్తులు సోమవారం గ్రామ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. గ్రామంలో అనర్హులకు దళిత బంధు ఇచ్చారని ఆరోపించారు. రాస్తారోకో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. గతంలో ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో నిరసన తెలుపుతున్నట్లు వారు చెప్పారు. విషయం తెలుసుకున్న ఎస్సై కొండలరావు ఇరువర్గాల వాదనలు విని ట్రాఫిక్ అంతరాయంలేకుండా చూశారు.



## గురుకుల పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### -ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**
వాతావరణం సరిగా లేనందున ఎక్కువ శాతం డెంద్యూ, మలేరియా, పచ్చకామెర్లు, వ్యాధులు వస్తు న్నందున గిరిజన సంక్షేమ శాఖ, గురుకులం పాఠశా లలో చదువుతున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. అంతకుముందు యూనిట్ ఆఫీసర్లతో ఆయన మాట్లాడుతూ.. పరిస్థితులు బాగోలేనందున గిరిజన విద్యార్థుల పట్ల ప్రత్యేక అధికారులు కానీ, పాఠశాలకు సంబంధించిన ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ ఇన్చార్జి, ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఏపీఓ పవర్ మునీర్ పాషా, హెచ్ఎస్ టిసి అశోక్‌కుమార్, ఎస్ఓ సురేష్ బాబు, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, జేడిఎం హరికృష్ణ, హెచ్ఈఓ దుర్గయ్య, ఈవో గ్రామపంచాయతీ విజయ్, వివిధ కార్యాలయాలకు సంబంధించిన పర్యవేక్షకులు కృష్ణార్జు నరావ్, ప్రమీల భాయ్, సిబ్బంది సుగుణ, వెంకటే శ్వర్లు, నాగభూషణం, మణికుమారి పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమిషనర్

**ఖమ్మం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :**
వినాయక నిమజ్జన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి కాల్వవొడ్డు, నాయుడుపేట, ప్రకాష్‌నగర్‌లలోని నిమజ్జన సాయింట్ల వద్ద ఏర్పాట్లను క్షేత్రస్ధాయిలో తనికీ చేసి అదికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిమజ్జన పాయింట్ల వద్ద పూర్తి రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. లైటింగ్, క్రైన్లు, రిలీజింగ్ క్లాంప్‌లు, బోట్లు, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద పోలీస్, మున్సిపల్, ఈతగాళ్ళతో పాటు వాలంటీర్లు ఏర్పాట్లు చేయాలన్నారు. శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. నిమజ్జనం సజావుగా జరగడంతో పాటు నిమజ్జనం తర్వాత విగ్రహాలతో సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. శోభాయాత్ర నిమజ్జనంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జడ్పీ సీఈవో అప్పారావు, అదనపు డీసీసీ కెఆర్ కె ప్రసాద్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సురేందర్, ఇఇ పబ్లిక్ హెల్త్ రంజిత్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, ఇఇ పీఆర్ కెవికె శ్రీనివాస్, జిల్లా మత్స్య శాఖాధికారి ఆంజనేయస్వామి, జిల్లా అగ్నిమాపక అధికారి సూర్యప్రకాష్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, మున్సిపల్ డిఇ నవ్యజ్యోతి, తహాశీల్దార్ సీహెచ్ స్వామి, రామకృష్ణ, స్థంబాద్రి ఉత్సవ సమితి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలి

### -ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్

**భద్రాచలం ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ శాఖ గురుకులం కళాశాల, పాఠశాలలో అలాగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం అందేవిధంగా సంబంధిత ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం కళాశాల, పాఠశాల ఈఎంఆర్ఎస్ మోడల్ పాఠశాలల ప్రిన్సిపాల్‌లతో జూమ్ మీటింగ్ ద్వారా గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలపై కళాశాల వారీగా సమీక్షించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులం పాఠశాలల్లో



పిల్లల పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన సంబంధిత ప్రిన్సిపాల్‌లకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఈఎంఆర్ఎస్ పాఠశాలల్లో మ్యాట్రిన్, ప్లంబర్ ఎలక్ట్రిషన్ పోస్టుల కొరకు ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేయడానికి స్థానికంగా ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం కొరకు దరఖాస్తు చేసుకోమని ప్రకటన చేయడం జరిగిందన్నారు. ప్రతి రోజు వచ్చిన దరఖాస్తులను సంబంధిత రిజిస్టర్‌లో పొందుపరిచి, దరఖాస్తు రుసుము రూ.100 చెల్లించిన వివరాలు ప్రతిదీ తేదీల వారీగా నమోదు చేసి ఎప్పటికప్పుడు సమాచారం మాకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో నరేందర్‌రావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు దరఖాస్తులను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి పరిష్కరించాలి

### -ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఓటరు ధరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు లోబడి వరిష్కరించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం హైద్రా బాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభ జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, రెండవ ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ జిల్లా కలెక్టర్‌లకు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ .. రెండవ ఓటరు జాబితా సవరణలో బాగంగా వచ్చిన ధరఖాస్తులను నిర్ధేశిత సమయంలోగా ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు పరిష్కరించాలని, వీటిపై ఈఆర్‌వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుపై తుది ప్రతిపాదనలు క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులను పరిశీలించి నివేదికను సమర్పించాలని అన్నారు. యువత, దివ్యాంగులు, మహిళల కోసం ప్రత్యేక మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. రెండవ విడత ఓటరుజాబితా సవరణలో భాగంగా వచ్చిన ధరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్ సమావేశంలో ఎలక్షన్ పర్యవేక్షకుడు ధారావత్ రామ్‌నాయక్, వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.